http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

సోమవారం 10 ఫిబ్రవరి 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-


Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828




# మిత్రులెవరో.. ప్రత్యర్థులెవరో?

- ఇప్పటి వరకు బీఆర్ఎస్, ఎంఐఎం పొత్తుతో ఏకగ్రీవం
- ప్రస్తుతం ఎంఐఎం మద్దతు ఎవరికో?
- రసవత్తరంగా మారనున్న బల్దియా స్టాండింగ్ కమిటీ ఎన్నిక
- బల్దియాలో ఇప్పటి వరకు ఎంఐఎం లేకుండా.. ఏ రెండు పార్టీలు కూడా పొత్తులు పెట్టుకున్న చరిత్ర లేదు




త్వరలో జరగనున్న జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నిక రసవత్తరంగా మారనుంది. ఏ పార్టీ ఎవరికి మద్దతివ్వనుంది? ఏ పార్టీ ఎవరితో విభేదించనుంది? వంటి అంశాలు ఆసక్తికరంగా మారాయి. అందుకు కారణం ఇటీవలి కాలంలో రాజకీయ పార్టీల్లో చేటుచేసుకున్న పరిణామాలు. ప్రస్తుత పాలకమండలి ఏర్పాటైనప్పటి నుంచి జరిగిన స్టాండింగ్ కమిటీ ఎన్నికలకు బీఆర్ఎస్, ఎంఐఎం పరస్పర అవగాహనతో కలిసి పోటీ చేయడంతో ఎన్నికలు పోలింగ్ దాకా వెళ్లకుండా ఏకగ్రీవంగానే ముగిశాయి. రెండు పార్టీలకు పాలకమండలిలో ఉన్న కార్పొరేటర్ల సీట్లను పరిగణనలోకి తీసుకొని స్టాండింగ్ కమిటీలోని మొత్తం 15 స్థానాలకుగాను బీఆర్ఎస్ 8, ఎంఐఎం 7 స్థానాలకు పోటీ చేస్తూ ఏకగ్రీవంగా ఎన్నికవుతూ వచ్చాయి. పోటీలో ఉన్న అభ్యర్థులకు ఎవరికి ఎక్కువ ఓట్లు వస్తే వారు స్టాండింగ్ కమిటీ సభ్యులవుతారు. పాలకమండలి ఏర్పడినప్పటి నుంచి జరిగిన అన్ని స్టాండింగ్ కమిటీ ఎన్నికలకు బీఆర్ఎస్%-% ఎంఐఎం పరస్పర సహకారంతో పని చేసినందున ఆ రెండు పార్టీల వారే స్టాండింగ్ కమిటీ సభ్యులవుతూ వచ్చారు. ఈ నెల 25న జరగాల్సిన స్టాండింగ్ కమిటీకి సైతం ఏ రెండు పార్టీలైతే పరస్పర అవగాహనతో పని చేస్తాయో ఆ పార్టీల వారే స్టాండింగ్ కమిటీ సభ్యులవుతారు.



## టెక్నికల్ అద్భుతం... న్యూ పంబన్ రైల్వే బ్రిడ్జి

- సముద్రంలో ఉన్న రామేశ్వరం ప్రాంతం
- తమిళనాడు ప్రధాన భూభాగంతో కలుపుతూ పంబన్ రైల్వే బ్రిడ్జి
- పాత బ్రిడ్జి స్థానంలో అత్యాధునిక టెక్నాలజీతో కొత్త బ్రిడ్జి నిర్మాణం
- త్వరలో ప్రారంభించనున్న ప్రధాని నరేంద్ర మోదీ

# బీఆర్ఎస్ ఆధ్వర్యంలో త్వరలో బీసీ సభ

## ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

- కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ ప్రకటించిన చోటే ఈ సభను నిర్వహిస్తాం
- బీఆర్ఎస్ బీసీ నేతల సమావేశంలో మాట్లాడి దీనిపై ఓ నిర్ణయం తీసుకుంటాం
- కుల గణన మళ్లీ చేయాలని బీఆర్ఎస్ పార్టీ అభిప్రాయపడుతోంది
- స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని తామ డిమాండ్



హైదరాబాద్

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో త్వరలో బీసీ సభ నిర్వహిస్తామని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రకటించారు. ఈ బీసీ సభకు ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ హాజరవుతారన్నారు. కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ ప్రకటించిన చోటే ఈ సభను నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆ పార్టీలోని బీసీ నేతలతో మాజీ మంత్రి కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ బీసీ నేతల సమావేశంలో మాట్లాడి దీనిపై ఓ నిర్ణయం తీసుకుంటామన్నారు. కుల గణన మళ్లీ చేయాలని - మిగతా3లో

## 2026 మార్చి 31 నాటికి నక్సలిజం నుంచి విముక్తి

- భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురెదురు కాల్పుల్లో 31 మంది మావోయిస్టులు మృతి
- ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతం నుంచి భారీ ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం
- "నక్సలైట్ల నుంచి దేశానికి విముక్తి కలిగించే దిశగా బిజాపూర్‌లో భద్రతా బలగాలు భారీ సక్సెస్



## 60 లక్షల మందిని కాంగ్రెస్ ఏం చేసింది

- 'దేశంలో అధికార పార్టీకి అభ్యర్థులే కరువైంది తెలంగాణలో మాత్రమే
- కాంగ్రెస్,బీఆర్ఎస్ రెండూ ఒక్కటే
- రెండు పార్టీల మధ్య లోపాయికారి ఒప్పందం కుదిరింది
- ఆ మూడు ఎమ్మెల్సీ స్థానాలు మావే
- తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు
- నేడు నల్గొండ జిల్లా బీజేపీ నేతలతో బండి సంజయ్ సమావేశం
- ఢిల్లీ ఫలితాల స్ఫూర్తితో బీజేపీని గెలిపించాలని శ్రేణులకు పిలుపు




నల్గొండ

తెలంగాణలో జరిగే మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుందని కేంద్రమంత్రి బండి సంజయ్ చెప్పారు. ఆదివారం (ఫిబ్రవరి9) నల్గొండలో నిర్వహించిన మీడియా సమావేశంలో బండి సంజయ్ మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఎమ్మెల్సీ అభ్యర్థులే కరువయ్యారని ఎద్దేవా చేశారు. 'దేశంలో అధికార పార్టీకి అభ్యర్థులే కరువైంది తెలంగాణలో మాత్రమే. కాంగ్రెస్,బీఆర్ఎస్ రెండూ ఒక్కటే. రెండు పార్టీల మధ్య లోపాయికారి ఒప్పందం కుదిరింది. కాళేశ్వరం కేసులో కేసీఆర్,హరీష్ రావు జైలుకి పోతారని అన్నారు - మిగతా3లో

## తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల కేసు.. నేడు సుప్రీం కోర్టులో విచారణ

- పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ పిటిషన్ దాఖలు
- సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ అయ్యాయి.
- పార్టీ ఫిరాయింపులపై లిఖిత పూర్వక సమాధానం చెప్పాలని నోటీసు జారీ



ఢిల్లీ

పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్ సోమవారం సుప్రీం కోర్టులో విచారణకు రానుంది. జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్ ధర్మాసనం విచారణ చేపట్టనుంది. ఇంతకు ముందు ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు వ్యవహారంలో కీలక పరిణామం చోటు - మిగతా3లో




## ఏరో ఇండియా'లో 'ఏఎంసీఏ' విమానం

- ఆవిష్కరించనున్న రాజ్‌నాథ్‌సింగ్
- తమ వైమానిక శక్తి సామర్థ్యాలను ప్రదర్శించనున్న 60 దేశాలు
- ఏరో ఇండియాలో హైదరాబాద్‌కు చెందిన రక్షణ రంగ కంపనీ వెమ్ టెక్నాలజీస్

# సీఎం రేసులో ఆ ముగ్గురు... మహిళలు, ఎంపీల పేర్లు సైతం పరిశీలనలో

**న్యూఢిల్లీ:** అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించడంతో పార్టీ అధిష్ఠానం ఎవరిని ముఖ్యమంత్రిగా ఎంపిక చేస్తుందనే ఊహాగానాలు ఊపందుకుంటున్నాయి. అధికార ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వానికి ప్రజలు ఉద్వాసన చెప్పి బీజేపీని 70 సీట్లలో 48 సీట్లు గెలిపించారు. ఆప్ కేవలం 22 సీట్లకే పరిమితమైంది.



**సీఎం రేసులో ముగ్గురు**

కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు బీజేపీ కేంద్ర నాయకత్వం కసరత్తు ప్రారంభించింది. ఈ నేపథ్యంలో సీఎం రేసులో ముగ్గురు నేతల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఈ ముగ్గురిలో పర్వేష్ వర్మ ముందున్నారు. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి దివంగత సాహిబ్ సింగ్ వర్మ కుమారుడైన పర్వేష్ వర్మ న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి అరవింద్ కేజ్రీవాల్‌పై గెలిచారు. పార్టీ సీనియర్ నేతలందరితోనూ ఆయనకు సత్సంబంధాలు ఉన్నాయని, హిందుత్వ వాదాన్ని బలంగా వినిపిస్తుంటారని ఆయనకు పేరుంది. అయితే, బీజేపీ ఢిల్లీ విభాగం సీనియర్ నేతలు పలువురు కూడా ఈసారి ఎన్నికల్లో గెలుపొందారు. దీంతో మరికొందరు కూడా సీఎం పదవిని ఆశిస్తున్నారు.

**ఆశిష్ సూద్, పవన్ శర్మ**

సీనియర్ నేతలు ఆశిష్ సూద్, పవన్ శర్మ కూడా సీఎం రేసులో ఉన్నట్టు తెలుస్తోంది. ఆశిష్ సూద్ బీజేపీ రాష్ట్ర విభాగం మాజీ సెక్రటరీ జనరల్ (ఆర్గనైజేషన్)గా పనిచేశారు. జనక్‌పురి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆయన 68,986 ఓట్ల ఆధిక్యంతో ఈ ఎన్నికల్లో గెలుపొందారు. బీజేపీ హయాంలో సౌత్ ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌లో అడ్మినిస్ట్రేషన్ వ్యవహారాల్లో గట్టి అనుభవం సాధించారని చెబుతున్నారు. గోవాకు బీజేపీ ఇన్‌చార్జిగా, జమ్మూ కశ్మీర్ యూనిట్ కో-ఇన్‌చార్జిగా ఆయన ఉన్నారు. కాగా, ఉత్తమ్ నగర్ నియోజకవర్గం నుంచి పవన్ శర్మ పోటీ చేసి 1,03,613 ఓట్ల ఆధిక్యంతో భారీ విజయం సాధించారు. బీజేపీ అసోం కో-ఇన్‌చార్జిగా ఆయన ఉన్నారు. సీఎం రేసులో శర్మ కూడా ఉన్నట్టు పార్టీ నేతలు తెలిపారు.

**ఇతర నేతల్లో...**

కాగా సీఎం పదవిని చేపట్టేందుకు అవకాశం ఉన్న సీనియర్ నేతల్లో ఢిల్లీ బీజేపీ మాజీ అధ్యక్షులు విజేంద్ర గుప్తా, సతీష్ ఉపాధ్యాయ్ ఉన్నారు. రోహిణి నియోజకవర్గం నుంచి విజేంద్ర గుప్తా 37,000 ఓట్లతో హ్యాట్రిక్ గెలుపుసాధించారు. గత ఢిల్లీ అసెంబ్లీలో విపక్ష నేతగా పనిచేశారు. సతీష్ ఉపాధ్యాయ్ న్యూఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎన్‌డీఎంసీ) వైస్‌చైర్మన్‌గా ఉన్నారు. ఆయన మాలవీయ నగర్ నియోజకవర్గం నుంచి 39,000 ఓట్ల ఆధిక్యంతో గెలిచారు. ఆర్ఎస్ఎస్‌తో ఆయనకు సన్నిహిత సంబంధాలున్నాయి. పార్టీ మధ్యప్రదేశ్ యూనిట్ కో-ఇన్‌చార్జిగా కూడా ఉపాధ్యాయ్ ఉన్నారు.

**మహిళా అభ్యర్థులు**

మహిళా అభ్యర్థులకు ముఖ్యమంత్రిగా బీజేపీ అధిష్ఠానం ప్రాధాన్యత ఇచ్చినట్లయితే పలువురు పరిశీలనకు వచ్చే అవకాశాలున్నట్టు చెబుతున్నారు. వీరిలో షిఖా రాయ్ ఒకరు. ఆప్ కీలక నేత సౌరభ్ భరద్వాజ్‌పై గ్రేటర్ కైలాస్ నియోజకవర్గం నుంచి 3,188 ఓట్ల ఆధిక్యంతో ఆయన గెలిచారు. రేఖా గుప్తా పేరు కూడా ప్రచారంలో ఉంది. షాలిమార్ బాగ్ నియోజకవర్గం నుంచి ఆప్ అభ్యర్థి బందన కుమారిపై 29,000 ఓట్ల ఆధిక్యంతో రేఖా గుప్తా గెలుపొందారు.

**ఎంపీలకు అవకాశమిస్తే..**

కాగా, ఎమ్మెల్యేలు కాకుండా ఇతరుల వైపు బీజేపీ అధిష్ఠానం మొగ్గుచూపితే సీఎం పదవికి కొందరు ఎంపీల పేర్లు పరిశీలించే అవకాశం ఉంది. వీరిలో ఈస్ట్ ఢిల్లీ ఎంపీ, కేంద్ర మంత్రి హర్ష్ మల్హోత్రా, నార్త్ ఈస్ట్ ఢిల్లీ ఎంపీ, పూర్వాంచల్ నేత మనోజ్ తివారి పేరు పరిశీలించవచ్చు.

# టెక్నికల్ అద్భుతం... న్యూ పంబన్ రైల్వే బ్రిడ్జి

తమిళనాడు సమీపంలో సముద్రంలో ఉన్న రామేశ్వరం ప్రాంతాన్ని ప్రధాన భూభాగంతో అనుసంధానించేలా నిర్మించిన టెక్నికల్ అద్భుతంగా న్యూ పంబన్ రైల్వే బ్రిడ్జిని అభివర్ణించవచ్చు. త్వరలోనే ఈ బ్రిడ్జిపై రాకపోకలు ప్రారంభం కానున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ ఈ అత్యాధునిక వారధిని ప్రారంభించనున్నారు. ఇది దేశంలోనే తొలి వర్టికల్ లిఫ్ట్ రైల్వే సీ బ్రిడ్జి. దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యాధునిక టెక్నాలజీని ఈ బ్రిడ్జి నిర్మాణంలో వినియోగించారు.



**వివరాలు...**

2019లో న్యూ పంబన్ రైల్వే బ్రిడ్జికి శంకుస్థాపన చేశారు. నాలుగున్నరేళ్లలో నిర్మాణం పూర్తయింది.

పాత పంబన్ బ్రిడ్జి కాలం చెల్లిపోవడంతో కొత్తది నిర్మించారు. బ్రిడ్జి సముద్రంలో ఉండడం, కొరోజన్ అధిక స్థాయిలో ఉండడం, గాలి వేగం ఎక్కువగా ఉండడంవంటి సమస్యలు తట్టుకునేలా న్యూ పంబన్ బ్రిడ్జి నిర్మాణంలో హై స్ట్రెంగ్త్ మెటీరియల్, పెయింట్స్ వినియోగించారు.

పాత పంబన్ బ్రిడ్జిపై కేవలం డీజిల్ ఇంజిన్లతో కూడిన రైళ్లు మాత్రమే వెళ్లే వీలుండేది. దాంతో కాలుష్యంతో పాటు, అధిక వ్యయం అయ్యేది.

కొత్త పంబన్ బ్రిడ్జిని ఎలక్ట్రిక్ ఇంజిన్లతో కూడిన రైళ్లు వెళ్లేలా తీర్చిదిద్దారు.

ఈ బ్రిడ్జిని లండన్ లోని టవర్ బ్రిడ్జి నమూనాను అనుసరించి నిర్మించారు. కొన్ని స్పానిష్ డిజైన్లను కూడా పరిశీలించారు.

ఈ బ్రిడ్జి ప్రధాన ప్రత్యేకత ఏంటంటే... ఇది సముద్రంపై నిర్మించిన వంతెన. కాబట్టి... సముద్రంలో షిప్ లు వచ్చినప్పుడు ఇది పైకి వెళుతుంది. దాని కింద నుంచి షిప్ లు వెళ్లిపోతాయి.

గతంలో ఉన్న పాత బ్రిడ్జి స్ప్లిట్ విధానంలో ఉండేది. ఏవైనా నౌకలు వచ్చినప్పుడు బ్రిడ్జిని మాన్యువల్ గా ఆపరేట్ చేసేవారు. బ్రిడ్జి రెండుగా విడిపోగానే, ఆ గ్యాప్ లోంచి నౌకలు వెళ్లిపోయేవి. దాంతో 45 నిమిషాల సమయం పట్టేది. ఇప్పుడు కొత్త బ్రిడ్జి నిర్మాణంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించారు. ఏదైనా నౌక వచ్చినప్పుడు ఈ బ్రిడ్జి కేవలం ఐదున్నర నిమిషాల్లో పైకి లేస్తుంది. దాని కింద నుంచి ఎలాంటి అంతరాయాలు లేకుండా నౌకలు ప్రయాణిస్తాయి.

పాత బ్రిడ్జిపై రైళ్లు 50 కిలోమీటర్ల కంటే ఎక్కువ వేగం ప్రయాణించేందుకు వీలయ్యేది కాదు. కానీ కొత్త బ్రిడ్జిని అధికవేగంతో రైళ్లు ప్రయాణించేందుకు అనువుగా నిర్మించారు.

పాత పంబన్ బ్రిడ్జి ఉన్నప్పుడు 18 రైళ్లు నడిచేవి. కొత్త బ్రిడ్జి నిర్మించిన నేపథ్యంలో డిమాండ్ కు అనుగుణంగా ఎక్కువ రైళ్లు నడిచే అవకాశం ఉంది.

# ఢిల్లీ సీఎం అభ్యర్థి ఫిక్స్.. అధిష్టానం చూపు అతడి వైపే

**న్యూఢిల్లీ :** న్యూఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి ఏకపక్షంగా ఓటరు పట్టం కట్టాడు. దీంతో దేశ రాజధానిలో దాదాపు 27 ఏళ్ల తర్వాత బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. అయితే ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని భారీగా నిర్వహించేందుకు ఆ పార్టీ అగ్రనేతలు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించేందుకు కసరత్తు చేస్తున్నారు. అంతేకాకుండా.. ఈ కార్యక్రమానికి దేశంలోని ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులను సైతం ఆహ్వానించాలని భావిస్తున్నారు. ఇదే అంశంపై ఇప్పటికే శనివారం సాయంత్రం ప్రధాని మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతోపాటు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సమావేశమైన సంగతి తెలిసిందే. ఇక న్యూఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచిదేవా.. అసెంబ్లీకి ఎన్నికైన 48 మంది ఎమ్మెల్యేలతో ఆదివారం సాయంత్రం సమావేశం కానున్నారు. ముఖ్యమంత్రి అభ్యర్థి ఎంపికపై వారితో ఆయన చర్చించనున్నారు. మరోవైపు ఢిల్లీ ముఖ్యమంత్రి అభ్యర్థి ఎంపికపై ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో.. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఈ రోజు సాయంత్రం సమావేశం కానున్నారు. ఇంకోవైపు ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ప్రధాని మోదీ యూఎస్ పర్యటన అనంతరం నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఢిల్లీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా మాజీ సీఎం సాహెబ్ సింగ్ వర్మ కుమారుడు పర్వేష్ వర్మను ఎంపిక చేసే అవకాశముందని ఓ చర్చ అయితే జరుగుతోంది. న్యూఢిల్లీ అసెంబ్లీ స్థానం నుంచి పర్వేష్ వర్మ.. ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌పై గెలుపొందారు. అదీకాక.. 2014,2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పశ్చిమ ఢిల్లీ నుంచి పర్వేష్ వర్మ ఎంపీగా గెలుపొందారు. కానీ గతేడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆయనకు బీజేపీ అగ్రనాయకత్వం టికెట్ కేటాయించలేదన్న సంగతి అందరికి తెలిసిందే. పార్టీ విజయం సాధించిన అనంతరం పర్వేష్ వర్మ విలేకర్లతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఎవరనేది పార్టీ అగ్ర నాయకత్వం నిర్ణయిస్తుందని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్ షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాల బలమైన నాయకత్వంలో.. ఢిల్లీలో నిజమైన మార్పు తీసుకురావడానికి తాము అవిశ్రాంతంగా కృషి చేస్తామని ప్రకటించారు. నిజాయితీ, పాదర్శకత, అభివృద్ధి కోసం ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల ఫలితాలపై ప్రధాని మోదీ సైతం స్పందించారు. ఢిల్లీ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. దేశానికి ముఖ ద్వారమైన ఢిల్లీలో అత్యుత్తమ మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఈ సందర్భంగా ప్రజలకు ప్రధాని మోదీ హామీ ఇచ్చారు.



## ఏరో ఇండియా'లో 'ఏఎంసీఏ' విమానం..




**బెంగళూరు :** ప్రతిష్టాత్మకమైన ఏరో ఇండియా 2025 ఎగ్జిబిషన్ బెంగళూరులో సోమవారం(ఫిబ్రవరి10) నుంచి 14 దాకా జరగనుంది. రక్షణశాఖ,హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్,డీఆర్డీవో సంయుక్తంగా ఈ ఎగ్జిబిషన్‌ను నిర్వహిస్తున్నాయి. 60 దేశాలు తమ వైమానిక శక్తి సామర్థ్యాలను ప్రదర్శించనున్నాయి. ఏరో ఇండియాలో హైదరాబాద్‌కు చెందిన రక్షణ రంగ కంపనీ వెమ్ టెక్నాలజీస్ పాల్గొంటోంది. వెమ్ టెక్నాలజీస్ సాంకేతిక భాగస్వామ్యంలో రూపొందిన అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్(ఏఎంసీఏ) విమానాన్ని రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఫిబ్రవరి 10న ఆవిష్కరించనున్నారు. ఏఎంసీఏ విమానంలో కీలక భాగాలను తయారు చేయడమే కాకుండా పూర్తి విమానాన్ని అసెంబుల్ చేసింది కూడా వెమ్ టెక్నాలజీసే కావడం గమనార్హం. అంతకుముందు ఏరో ఇండియా షోను కూడా మంత్రి ప్రారంభించనున్నారు. యుద్ధ విమానాల ఫ్యుసిలేజ్‌లు, జనరేటర్ల తయారీలో వెమ్ టెక్నాలజీస్ పేరు గాంచింది.రక్షణ రంగ విమానాలు, హెలికాప్టర్లకు అవసరమైన ఆన్ బోర్డ్ సిస్టమ్‌లను కూడా వెమ్ తయారు చేస్తోంది.

## 2026 మార్చి 31 నాటికి నక్సలిజం నుంచి విముక్తి




**న్యూఢిల్లీ:** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురెదురు కాల్పుల్లో 31 మంది మావోయిస్టులు ఆదివారంనాడు మృతి చెందారు. ఛత్తీస్‌గఢ్ చరిత్రలోనే రెండో భారీ ఎన్‌కౌంటర్‌గా దీనిని చెబుతున్నారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతం నుంచి భారీ ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఎన్‌కౌంటర్‌ను భద్రతా బలగాల భారీ సక్సెస్‌గా కేంద్ర హోం మంత్రి అమిత్‌షా సామాజిక మాధ్యమంలో అభినందించారు. "నక్సలైట్ల నుంచి దేశానికి విముక్తి కలిగించే దిశగా బిజాపూర్‌లో భద్రతా బలగాలు భారీ సక్సెస్ సాధించారు. ఈ ఆపరేషన్‌లో 31 మంది నక్సల్స్‌ను బలగాలు మట్టుబెట్టాయి. భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు" అని అమిత్‌షా పేర్కొన్నారు. నక్సలిజం అంతానికి చేపట్టిన ఈ ఆపరేషన్‌లో ఇద్దరు సాహస జవాన్లు ప్రాణాలు కోల్పోయారనీ, దేశం కోశం ప్రాణాలర్పించిన ఈ త్యాగధనులను దేశం మరువదని చెప్పారు. జవాన్ల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, నక్సలిజం కారణంగా ఒక్క పౌరుడు కూడా ప్రాణాలు కోల్పోరాదని అన్నారు. బస్తర్ పోలీసు అధికారుల సమాచారం ప్రకారం, ఆదివారం ఉదయం బిజాపూర్ అడవుల్లో ఎన్‌కౌంటర్ మొదలైంది. 31 మంది నక్సల్స్‌ను మట్టుబెట్టినట్టు బస్తర్ ఐజీ పి.సుందరరాజ్ తెలిపారు. ఒక జిల్లా రిజర్వ్ గార్డు, టాస్క్ ఫోర్స్‌కు చెందిన మరో జవాను మృతి చెందారని, మరో ఇద్దరు గాయపడ్డారని చెప్పారు. మృతిచెందిన నక్సల్స్‌ను గుర్తించే ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. కాగా, 31 మంది నక్సల్‌ను జవాన్లు మట్టుబెట్టినట్టు ఛత్తీస్‌గఢ్ సీఎం అరుణ్ సావో ధ్రువీకరించారు. సాహజ జవాన్లకు అభినందనలు తెలిపారు. ఈ ఆపరేషన్‌లో ప్రాణాలు కోల్పోయిన ఇద్దరు జవాన్లకు నివాళులర్పిస్తున్నామని అన్నారు.2026 నాటికి నక్సల్ విముక్తి భారతానికి మోదీ, అమిత్‌షా చేస్తున్న కృషిలో ఇదొక ముందడుగని చెప్పారు.

## మణిపూర్ సీఎం బీరెన్ సింగ్ రాజీనామా

**ఇంఫాల్ :** ఈశాన్య రాష్ట్రాల్లో రత్నాల భూమిగా, సిట్జర్లాండ్ ఆఫ్ ఇండియాగా పేరుగాంచిన మణిపూర్? రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. మణిపూర్ సీఎం ఎన్ బీరెన్ సింగ్ రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను గవర్నర్‌కు బీరెన్ సింగ్ సమర్పించారు. మణిపూర్ అల్లల్లు. రెండు జాతుల మధ్య రేగిన వైరం. ఎంతటి హింసకు దారి తీసిందో అంతా చూశాం. ఇప్పటికీ ఇదే విషయంలో మణిపూర్ రగులుతూనే ఉంది. ఈ హింసకు మూల కారణమైన కుకీ, మైతేయ్ తెగల మధ్య వైరం ఇప్పుడు యావత్ ప్రపంచం దృష్టి నిలిపేలా చేసింది. అయితే, ఈ అల్లర్ల వెనుక సీఎం బీరేన్ సింగ్ ఉన్నారనే ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. ఈ తరుణంలో ఇటీవల బీరేన్ సింగ్.. హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయ్యారు. భేటీ అనంతరం, కొద్ది సేపటి క్రితం బీరేన్ సింగ్ తన ముఖ్యమంత్రి పదవికి రాజీనా చేశారు.



## ఆప్ ఎమ్మెల్యేలతో కేజ్రీవాల్ భేటీ

**డిల్లీ:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యేలతో ఆ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ సమావేశమయ్యారు. దీనికి ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అతిషి సహా గెలిచిన ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఆప్ ఓటమికి సంబంధించిన కారణాలపై సుదీర్ఘంగా విశ్లేషించారు. పార్టీ భవిష్యత్ కార్యాచరణపై కూడా పార్టీ ఎమ్మెల్యేలతో కేజ్రీవాల్ చర్చించారు. అయితే ప్రతిపక్ష నేతగా ఎవరు అనే అంశంపై ఎటువంటి చర్చ జరగలేదని భేటీ తర్వాత మీడియాకు స్పష్టం చేశారు అతిషి.

ప్రజాస్వామ్యాన్ని మంటగలిపారు.. ఈ ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో జరగలేదని అతిషి విమర్శించారు. ఢిల్లీ ఎన్నికల్లో ఎక్కడ చూసినా అవినీతే కనిపించిందని ఆమె మండిపడ్డారు. బహిరంగంగా ఓటర్లకు డబ్బులు పంచడమే కాకుండా , మద్యాన్ని కూడా ఏరులై పారించారన్నారు. దీనికి ఢిల్లీ పోలీసులే సాక్ష్యమన్నారు అతిషి. పోలీసుల సాక్షిగానే బీజేపీ అక్రమాలకు పాల్పడిందన్నారు. ఇందులో పోలీసులదే ప్రధాన పాత్ర అయితే ఇంకెవరికి చెప్పుకుంటామని మీడియా అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. తప్పు చేసిన వాళ్లు పోలీసులే అయితే ఇక జైల్లో ఎవరిని పెడతారన్నారు. ఢిల్లీ ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని మంటగలిపారని ఆమె దుయ్యబట్టారు. కాగా, నిన్న(శనివారం) వెలువరించిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ 48 సీట్లతో అధికారాన్ని కైవసం చేసుకుంటే, ఆప్ 22 సీట్లతో ప్రధాన ప్రతిపక్ష పాత్రకు పరిమితమైంది.

# బీఆర్ఎస్ ఆధ్వర్యంలో త్వరలో బీసీ సభ





-మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ పార్టీ అభిప్రాయపడుతోందని తెలిపారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని తాము డిమాండ్ చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుకై మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ పార్టీ ప్రెస్ మీట్లు పెడుతోందన్నారు.

### సీఎం రేవంత్‌కి హరీష్ రావు బహిరంగ లేఖ

మరోవైపు సిద్దిపేటలో రైతులకు వెంటనే వడ్ల బోనస్ విడుదల చేయాలని సిఎం రేవంత్ రెడ్డిని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్ చేశారు. అందులోభాగంగా ఈ అంశంపై సీఎం రేవంత్‌కు హరీష్ రావు బహిరంగ లేఖ రాశారు. ఆ లేఖను విడుదల చేసిన అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. వడ్లకు బోనస్ విషయంలో రైతుల్ని ప్రభుత్వం మోసం చేస్తుందని మండిపడ్డారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాటలు గొప్పగా ఉన్నాయి.. కానీ అందుకు తగ్గట్లుగా ఆయన చేతలయితే లేవన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాటల మనీషా? లేక మోసపు మనీషా అంటూ హరీష్ రావు సందేహం వ్యక్తం చేశారు. బోనస్ డబ్బుల కోసం కలెక్టరేట్, అధికారుల చుట్టూ రైతులను తిరుగుతున్నారని ఈ సందర్భంగా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతు భరోసా.. రూ. 2 లక్షల రుణ మాఫీ, సన్న వడ్లకు బోనస్ అన్ని మోసాలేనంటూ ఎద్దేవా చేశారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌ను పూర్తిగా విస్మరించారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన నిప్పులు చెరిగారు. రెండో పంటకు పెట్టుబడి లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రూ. 432 కోట్లు బోనస్ బకాయిలు ఉన్నాయని గుర్తు చేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాటలు ఉత్తర కుమార ప్రగల్భాలుగా మారాయంటూ హరీష్ రావు వ్యంగ్యంగా అన్నారు. బిఅర్ఎస్‌ను ఇష్టమొచ్చినట్లు తిడుతున్నావు.. మాకు తిట్టడం రాదనుకున్నారా? అని ప్రశ్నించారు. కానీ తమకు సంస్కారం ఉంది.. మీకు లేదన్నారు. కందులు కూడా ఎకరానికి మూడు క్వింటాళ్ల మాత్రమే కొంటారని.. ఎన్నికల వేళ హామీల కోతలు.. గెలిచాక అమలులో కోతలు అంటు రేవంత్ సర్కార్‌కు చురకలంటించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా రైతు.. ఆయనకు తెలిసే ఇది జరుగుతున్నదా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. మేనిఫెస్టోలో కందులకు సైతం రూ. 400 బోనస్ ఇస్తామన్నారని గుర్తు చేశారు. కానీ కందులు రూ.7,550 మద్దతు ధర, ప్రభుత్వం బోనస్‌తో కలిపి రూ.7,950 కి కొనాల్సి ఉందన్నారు. కందులు పండించడం రైతులు చేసిన నేరమా? అని ప్రశ్నించారు. వ్యవసాయ శాఖ అధికారులు క్రాప్ బుకింగ్ చేయక పోతే అ తప్పు రైతులదా? అని సందేహం వ్యక్తం చేశారు. క్రాప్ బుకింగ్‌లో మిస్సింగ్ రైతులకు అనుమతి ఇవ్వాలని అధికారులు కోరితే ప్రభుత్వం మాత్రం స్పందించడం లేదన్నారు. షరతులు లేకుండా మొత్తం కందులు కొనాలని తాము ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. సన్ ఫ్లవర్ రైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉందన్నారు. నూనెల వచ్చే పంటలు పండిస్తే.. ప్రభుత్వం వారికి శఠగోపం పెడుతున్నారన్నారు. సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడంతో రైతులు రూ. 6 వేలకే విక్రయిస్తున్నారని చెప్పారు. విదేశీ మారక నిల్వలను కాపాడుతున్న నూనె రైతులకు ప్రభుత్వం అన్యాయం చేస్తోందన్నారు. ఇది కోతల సర్కారు.. ఎన్నికల ముందు ఆ కోతలు.. ఎన్నికల తరువాత ఈ కోతలంటూ ఎద్దేవా చేశారు. కోతలు, షరతులు లేకుండా రైతులు పండించిన పంట మెత్తం కొనాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. రైతు భరోసాలో సైతం ఈ సర్కారు కోత పెడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. సిరిసిల్ల రైతు కనకవ్వకు రూ. 4,650 పడాలి.. కానీ రూ.1,650 మాత్రమే నగదు ఖాతాలో పడిందని.. ఇవేమీ కోతలు అంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా హరీష్ రావు నిలదీశారు. నవంబర్ 30వ తేదీన సిఎం 2,750 కోట్ల చెక్ మహబూబ్ నగర్‌లో ఇస్తే ఇప్పటి వరకు పైసలు ఎందుకు పడటం లేదని ఈ సర్కార్‌ను ఆయన సూటిగా ప్రశ్నించారు. సీఎం ఏమైనా డమ్మీ చెక్ ఇచ్చారా? అని వ్యంగ్యంగా అడిగారు. రేవంత్ సర్కారు సిత్రాలు.. చాలా ఉన్నాయన్నారు. ఈ రేవంత్ సర్కారుకు వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదని ఆయన జోస్యం చెప్పారు. కాంగ్రెస్ తాను తవ్వుకున్న గోతిలో తనే పడుతున్నదన్నారు. హర్యానా, మహారాష్ట్ర, డిల్లీ ప్రజలు.. కాంగ్రెస్ పార్టీకి మంగళం పాడరని గుర్తు చేశారు. ఇక్కడ కూడా ఎన్నికలు ఎప్పుడూ వస్తాయా? ఎప్పుడూ కాంగ్రెస్‌ను గాల్లో కలుపుదామనా అని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. బిఅర్ఎస్‌ది జగమంతా పాలన అయితే, కాంగ్రెస్‌ది సగమంత పాలన అని అభివర్ణించారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల్లో అసంతృప్తి వచ్చిందని.. ఏ పథకమైన అసంపూర్ణమే అంటూ రేవంత్ సర్కార్‌కు మాజీ మంత్రి హరీష్ రావు చురకలంటించారు.

# దేశంలో కాంగ్రేస్ పార్టీ ప్రజల విశ్వాసం కోల్పోయింది



**మహబూబ్‌నగర్:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభివృద్ధి నమూనాను నమ్మి ఢిల్లీ లో ప్రజలు బీజేపీని గెలిపించారని, మాజీ సీఎం కేజ్రీవాల్ అవినీతిని ప్రజలు ఎండగెట్టారని మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ అన్నారు. ఢిల్లీలో బీజేపీ గెలుపుపై స్పందించిన ఆమె ఆదివారం మహబూబ్‌నగర్‌లో జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసం కోల్పోయిందని అన్నారు. స్దానిక సంస్దల్లో లబ్దికోసం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రోజుకోమాట చెబుతుందని, రుణమాపీ, రైతు భరోసా అమలులో ప్రభుత్వం విఫలమయ్యిందని డీకే అరుణ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు.

### కాంగ్రేస్ ఆరు గ్యారంటీలు అటకెక్కాయి..

ఎన్నికల ముందు రాష్ట్ర కాంగ్రేస్ నేతలు ఇస్తామన్న ఆరు గ్యారెంటీ పథకాలు అటకెక్కాయని, డీకే అరుణ ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్ల పేరు మార్చుకుంటే కేంద్రం నిధులు ఇవ్వదని అన్నారు. ప్రధాన ఆవాజ్ యోజన పథకంలో ఆయన ఫోటో లేకుంటే నిధులు ఎందుకిస్తారని ఆమె ప్రశ్నించారు. ఏ పథకాలు అమలు చేయలేక స్ధానిక సంస్దల ఎన్నికలపై ప్రభుత్వం హడావిడి చేస్తోందని మండిపడ్డారు. స్దానిక సంస్దల ఎన్నికల్లో కాంగ్రేస్‌ను ఓడిస్తేనే ఇచ్చిన హామీలు అమలవుతాయని అరుణ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏడాది గడచినా రాష్ట్రంలో పాలన గాడిలో పడలేదన్నారు. ఇచ్చిన హమీలు నిలబెట్టుకోకుంటే కేసీఆర్, కేజ్రీవాల్‌కు పట్టిన గతే రేవంత్ రెడ్డికి పడుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని... బీజేపీని బలపరచాలని ఆమె పిలుపిచ్చారు. కేంద్రం నిధులు లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం నడిచే పరిస్దితే లేదని, బీసీ కులగణనకు బీజేపీ, కేంద్రం వ్యతిరేకం కాదన్నారు. సర్వేలో చిత్తశుద్ధి లోపించిందని, లక్షలాది మంది వివరాలు కులగణనలో నమోదు కాలేదని డీకే అరుణ విమర్శించారు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలు తెలంగాణ రాజకీయాలను ప్రభావితం చేయబోతున్నాయని ఎంపీ డీకే అరుణ అన్నారు. 27 ఏళ్ల తర్వాత అవినీతి సామ్రాజ్యం హస్తినలో కూలిందని అన్నారు. మార్పు కోసమే ఢిల్లీ ప్రజలు బీజేపీని ఆదరించారని ఉద్ఘాటించారు. తాను ఢిల్లీలో పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నానని తెలిపారు. దేశ రాజధానిలో మంచినీళ్లు దొరికే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ బీజేపీ అధ్యక్ష రేసులో తాను ఉండొచ్చని.. అది హై కమాండ్ నిర్ణయమని చెప్పారు. రేవంత్ రెడ్డికి లోకల్ బాడి ఎన్నికల భయం పట్టుకుందని విమర్శించారు. అందుకే ముందు జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు తర్వాత సర్పంచ్ ఎన్నికలు అంటున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం ఎదురు అవుతోందని డీకే అరుణ పేర్కొన్నారు.

# మిత్రులెవరో.. ప్రత్యర్థులెవరో?

**హైదరాబాద్:** త్వరలో జరగనున్న జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నిక రసవత్తరంగా మారనుంది. ఏ పార్టీ ఎవరికి మద్దతివ్వనుంది? ఏ పార్టీ ఎవరితో విభేదించనుంది? వంటి అంశాలు ఆసక్తికరంగా మారాయి. అందుకు కారణం ఇటీవలి కాలంలో రాజకీయ పార్టీల్లో చేటుచేసుకున్న పరిణామాలు. ప్రస్తుత పాలకమండలి ఏర్పాటైనప్పటి నుంచి జరిగిన స్టాండింగ్ కమిటీ ఎన్నికలకు బీఆర్ఎస్, ఎంఐఎం పరస్పర అవగాహనతో కలిసి పోటీ చేయడంతో ఎన్నికలు పోలింగ్ దాకా వెళ్లకుండా ఏకగ్రీవంగానే ముగిశాయి. రెండు పార్టీలకు పాలకమండలిలో ఉన్న కార్పొరేటర్ల సీట్లను పరిగణనలోకి తీసుకొని స్టాండింగ్ కమిటీలోని మొత్తం 15 స్థానాలకుగాను బీఆర్ఎస్ 8, ఎంఐఎం 7 స్థానాలకు పోటీ చేస్తూ ఏకగ్రీవంగా ఎన్నికవుతూ వచ్చాయి. పోటీలో ఉన్న అభ్యర్థులకు ఎవరికి ఎక్కువ ఓట్లు వస్తే వారు స్టాండింగ్ కమిటీ సభ్యులవుతారు. పాలకమండలి ఏర్పడినప్పటి నుంచి జరిగిన అన్ని స్టాండింగ్ కమిటీ ఎన్నికలకు బీఆర్ఎస్%-% ఎంఐఎం పరస్పర సహకారంతో పని చేసినందున ఆ రెండు పార్టీల వారే స్టాండింగ్ కమిటీ సభ్యులవుతూ వచ్చారు. ఈ నెల 25న జరగాల్సిన స్టాండింగ్ కమిటీకి సైతం ఏ రెండు పార్టీలైతే పరస్పర అవగాహనతో పని చేస్తాయో ఆ పార్టీల వారే స్టాండింగ్ కమిటీ సభ్యులవుతారు.

### ఎంఐఎం మద్దతు ఎవరికి?

ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి మద్దతిస్తూ వస్తున్న ఎంఐఎం ప్రస్తుతం కాంగ్రెస్‌తో జత కట్టే అవకాశాలే కనిపిస్తున్నాయి. ఎంఐఎం%-%కాంగ్రెస్‌ల మధ్య నెలకొన్న అనుబంధం తెలిసిందే. ఆ రెండు పార్టీలే పరస్పర సహకారంతో పోటీ చేస్తాయనే అభిప్రాయాలే రాజకీయ వర్గాల్లోనూ ఉన్నాయి. అదే జరిగితే గతంలో బీఆర్ఎస్ పొందిన స్టాండింగ్ కమిటీ స్థానాలు ఈసారి కాంగ్రెస్‌కు దక్కుతాయి. లేదా బలాల దృష్ట్యా కాంగ్రెస్ కంటే ఎంఐఎంకు ఎక్కువ మంది సభ్యులున్నందున బలాల దామాషాకు అనుగుణంగా రెండు పార్టీల వారే స్టాండింగ్ కమిటీ సభ్యులవుతారు.

### పొత్తు లేకుండా పోటీ జరిగితే?

అలా కాకుండా పొత్తు లేకుండా వేటికవే విడివిడిగా పోటీచేస్తే ఎక్కువ సభ్యులున్న పార్టీకి ఎక్కువ సీట్లొచ్చే అవకాశం ఉన్నా, సీక్రెట్ బ్యాలెట్ కావడంతో క్రాస్ ఓటింగ్ జరిగే అవకాశం ఉండటంతో ఏ పార్టీకి ఎన్ని సీట్లొస్తాయో చెప్పే పరిస్థితి లేదు. పార్టీలతో పాటు, పార్టీల కతీతంగా కార్పొరేటర్ల మధ్య ఉన్న అవినాభావ సంబంధాలు, మద్దతు తదితరమైనవి ప్రముఖ పాత్ర పోషించనున్నాయి. బల్దియాలో ఇప్పటి వరకు ఎంఐఎం లేకుండా.. ఏ రెండు పార్టీలు కూడా పొత్తులు పెట్టుకున్న చరిత్ర లేదు. ఎంఐఎంయేతర పార్టీల మధ్య పొత్తు ఉండదనే అభిప్రాయాలే ఉన్నా, రాజకీయ అవసరాల దృష్ట్యా ఏ పార్టీ దేనితోనైనా లోపాయికారీ మద్దతు పొందవచ్చనే అభిప్రాయాలు ప్రస్తుతం వ్యక్తమవుతున్నాయి. ఇటీవల జరిగిన జనరల్‌బాడీ సమావేశం ఇందుకు ఉదాహరణ. సభ జరగడానికి కొన్ని రోజుల ముందు మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్.. 'మా పార్టీ బలమే ఎక్కువ. మా వాళ్లకు మాట్లాడేందుకు అవకాశమివ్వకుండా సభ జరపగలరా' అన్నారు. కానీ.. కారణమేదైనా సభలో బీఆర్ఎస్ మాత్రమే లేకుండా బడ్జెట్, సాధారణ సమావేశాలు జరగడం తెలిసిందే.

### బీఆర్ఎస్‌కు ఎక్కువ సీట్లున్నా..

బీఆర్ఎస్‌కు అందరి కంటే ఎక్కువ సీట్లున్నా పార్టీల మధ్య పరస్పర సహకారం లేకుంటేనే దానికి ఉపకరిస్తుంది. లేని పక్షంలో ఏ రెండు పార్టీలైతే జత కడతాయో ఆ రెండు పార్టీల సభ్యులే స్టాండింగ్ కమిటీ సభ్యులవుతారు. ఏం జరగనుందన్నది నామినేషన్లు ముగిసే లోగా స్పష్టత రానుంది. సోమవారం నుంచి నామినేషన్ల ప్రక్రియ మొదలవనుంది. పోటీ జరుగుతుందా, ఏకగ్రీవమవుతుందా? అన్నది ఉపసంహరణలు ముగిసే 21వ తేదీన వెల్లడి కానుంది.

### బీజేపీ కార్పొరేటర్లతో కిషన్ రెడ్డి భేటీ

జీహెచ్ఎంసీ పరిధిలో నెలకొన్న సమస్యలు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కార్పొరేటర్ల ప్రచారం, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆదివారం ఉదయం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో బీజేపీ కార్పొరేటర్లతో సమావేశం కానున్నారు. అనంతరం ఢిల్లీ విజయోత్సవ సంబరాల్లో ఆయన పాల్గొంటారు.

### అవే కీలకం

మొత్తం 150 మంది కార్పొరేటర్లకుగాను ఇద్దరు ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. ఇద్దరి మరణంతో ప్రస్తుతం 146 మంది కార్పొరేటర్లున్నారు. వీరే స్టాండింగ్ కమిటీ సభ్యత్వానికి పోటీ చేసేందుకు, ఓట్లు వేసేందుకూ అర్హులు. ఈ బలం దృష్ట్యా బీఆర్ఎస్‌కు గెలుపు అవకాశాలెక్కువ. తర్వాత ఎంఐఎంకు అయినప్పటికీ.. అంతర్గతంగానైనా, బహిరంగంగానైనా ఎత్తులు, పొత్తులు, జిత్తులు ప్రధాన పాత్ర పోషించనున్నాయి.

## తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల కేసు.. నేడు సుప్రీం కోర్టులో విచారణ



-మొదటిపేజీ తరువాయి

చేసుకుంది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ అయ్యాయి. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలకు అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు జారీ చేశారు. పార్టీ ఫిరాయింపులపై లిఖిత పూర్వక సమాధానం చెప్పాలని నోటీసుల్లో పేర్కొన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని సుప్రీంకోర్టును బీఆర్ఎస్ ఆశ్రయించిన విషయం తెలిసిందే. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై నాలుగు నెలల్లో చర్యలు తీసుకోవాలని గతంలోనే తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. అయినప్పటికీ ఎలాంటి పురోగతి లేకపోవడంతో బీఆర్ఎస్ పార్టీ సుప్రీం కోర్టును ఆశ్రయించింది.

### కేటీఆర్ రిట్ దాఖలు

ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోకుండా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ కాలయాపన చేస్తున్నారంటూ కేటీఆర్ సుప్రీంకోర్టులో జనవరి 29వ తేదీన రిట్ దాఖలు చేశారు. స్పీకర్ వెంటనే అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని ఆయన కోర్టును కోరారు. అయితే ఫిరాయింపులపై బీఆర్ఎ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ విచారణ నడుస్తోంది. ఈ క్రమంలో.. ఈ రెండు పిటిషన్లను కలిపి 10వ తేదీన విచారణ చేస్తామని ద్విసభ్య ధర్మాసనం తెలిపింది. బీఆర్ఎస్ పార్టీ మీద గెలిచిన ఎమ్మెల్యేలు శ్రీనివాస్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, కాలె యాదయ్య, ప్రకాష్ గౌడ్,అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్ రెడ్డి , సంజయ్ కుమార్‌లు కాంగ్రెస్‌లోకి పార్టీ ఫిరాయించిన సంగతి తెలిసిందే. వీళ్లపై అనర్హత వేటు వేయాలని కేటీఆర్ డిమాండ్ చేస్తున్నారు.

### మరో పిటిషన్‌లో..

ఫిరాయింపులపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి సహా పలువురు స్పెషల్ లీవ్ పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. జస్టిస్ గవాయ్, అగస్టిన్ జార్జ్ మసీహ్లతో కూడిన ధర్మాసనం ఆ పిటిషన్‌ను శుక్రవారం(జనవరి 31న) విచారణ జరిపింది. ఎమ్మెల్యేలపై నాలుగు నెలల్లోగా చర్యలు తీసుకోవాలని కిందటి ఏడాది మార్చి తెలంగాణ హైకోర్టు ఆదేశించిందని, అయితే కోర్టు ఆదేశాలను తెలంగాణ స్పీకర్ ధిక్కరించారని, కనీసం నోటీసులు కూడా జారీ చేయలేదని పాడి కౌశిక్‌రెడ్డి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే.. సంబంధిత ఎమ్మెల్యేలకు ఇప్పటికే స్పీకర్ నోటీసులు జారీ చేశారని అసెంబ్లీ సెక్రటరీ, తెలంగాణ స్పీకర్ తరఫున సీనియర్ లాయర్ ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. ఫిరాయింపుల వ్యవహారాల్లో స్పీకర్ తొందరపాటు నిర్ణయాలు సరికాదని గతంలో సుప్రీం కోర్టు చెప్పడాన్ని ఆయన బెంచ్ ముందు ప్రస్తావించారు. కాబట్టి, స్పీకర్ నిర్ణయానికి తగు సమయం కావాలని ఆయన కోరారు. అయితే.. ఇంకెంత కాలం ఎదురుచూస్తారని, మహారాష్ట్రలో లాగా ఎమ్మెల్యేల పదవికాలం అయ్యేదాకా ఎదురు చూస్తారా? అని సుప్రీం కోర్టు తెలంగాణ స్పీకర్‌పై అసహనం వ్యక్తం చేసింది. దీంతో స్పీకర్ అడిగి చెప్తానని లాయర్ రోహత్గి చెప్పడంతో విచారణను సుప్రీం కోర్టు వాయిదా వేసింది. రేపు (ఫిబ్రవరి 10న) కౌశిక్ రెడ్డి ఎస్ఎల్పీ, కేటీఆర్ రిట్ పిటిషన్‌లను కలిపి సుప్రీం కోర్టు విచారణ జరపనుంది.

## 60 లక్షల మందిని కాంగ్రెస్ ఏం చేసింది



-మొదటిపేజీ తరువాయి

ఏమైంది. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్ కేసు,ఫాంహౌస్ కేసులో జైలు అన్నారు ఏమైంది.ఈ ఫార్ములా కేసులో సుప్రీం కోర్టు చెప్పినా ఎందుకు విచారణ ఆగింది.

నిరుద్యోగ భృతి నాలుగువేలు ఏమైంది. ఒక్కో నిరుద్యోగికి కాంగ్రెస్ ప్రభుత్వం 56 వేల అప్పు ఉంది. ఏడాదిలోపు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు ఏమైంది. తెలంగాణలో విద్యాశాఖ మంత్రే లేడు.స్కూళ్లలో చాక్‌పీసులు కొనుగోలుకు నిధులు లేవు. విద్యా వ్యవస్థ అంతా అర్బన్ నక్సల్స్ చేతిలోకి వెళ్లింది. మోదీ ప్రభుత్వం అంబేద్కర్,భగత్ సింగ్,ఆజాద్ వీర్ సావర్కార్‌ను తయారు చేయాలని అనుకుంటోంది. రేవంత్ సర్కార్ చంద్ర పుల్లారెడ్డి లాంటి నక్సలైట్లను తయారు చేయాలనుకుంటోంది. 317 జీవోపై కొట్లాడి జైలుకు పోయింది మేమే. కులగణన పేరుతో ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం కాంగ్రెస్ చేసింది. కేసీఆర్ సకల జనులసర్వే చేయించి రిపోర్ట్‌ను సంకలో పెట్టుకున్నాడు.కేసీఆర్ సర్వేలో బీసీల శాతం 51 ఉంటే రేవంత్ సర్వేలో 46 శాతం వచ్చింది.

కుల గణనే ఒక బోగస్.తెలంగాణలో ఓటర్లు 3.34 కోట్లు ఉంటే జనాభా 3.7 కోట్లు ఉండటం ఏంటి. తెలంగాణలో 4.3 కోట్లు జనాభా ఉండాల్సి ఉంది.మిగతా 60 లక్షల మందిని కాంగ్రెస్ హత్య చేసిందా? ముస్లింలను బీసీల్లో ఎలా కలుపుతారు. జీహెచ్ఎంసీ ఎన్నికలలో ముప్పై మంది బీసీలు గెలవాల్సిన స్థానాల్లో ముస్లింలు గెలిచారు.బీసీ సంఘాలు ఎటుపోయాయి. తెలంగాణలో హిందువులు అడుక్కోవాలా. రేవంత్ రెడ్డి గ్యాంగ్,ఓవైసీ కుటుంబం హిందువులను రాచిరంపాన పెడుతున్నారు' అని బండి సంజయ్ ఫైరయ్యారు. ఆ మూడు ఎమ్మెల్సీ స్థానాలు బీజేపీనే గెలుచుకుంటుందని బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. పూర్తి కమిట్ మెంట్ తో పనిచేసే క్యాడర్ బీజేపీకే సొంతమని అన్నారు. ఢిల్లీ ఫలితాల స్ఫూర్తితో ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ గెలుపు కోసం బీఆర్ఎస్ అంతర్గతంగా పనిచేస్తోందని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందాలను ఎండగట్టాలని, కాంగ్రెస్ మోసపూరిత హామీలను ప్రజలకు చెప్పాలని బీజేపీ నేతలకు పిలుపునిచ్చారు. తెలంగాణలో బీజేపీ గెలుపు కోసం ప్రజలు వేచిచూస్తున్నారని బండి సంజయ్ పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు అభ్యర్థులే దొరకడంలేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రి లేడంటేనే పరిస్థితి అర్థమవుతోందని అన్నారు. విద్యా వ్యవస్థను మొత్తం అర్బన్ నక్సల్స్ చేతిలో పెట్టారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే తప్పుల తడక అని బండి సంజయ్ విమర్శించారు. బీసీల లెక్క పెరగాలి కానీ, ఎలా తగ్గుతుంది? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు ఎన్ని నిధులు ఇచ్చామో చర్చకు తాము సిద్ధం అని బండి సంజయ్ స్పష్టం చేశారు.

## సంపాదకీయం

# చెదిరిన డాలర్ డ్రీమ్స్

అక్రమ వలసల్ని సహించేది లేదనీ, అక్రమ వలసదారుల్ని అమెరికా నుంచి వెనక్కి పంపేవరకు నిద్రపోయేది లేదనీ చెబుతూ వస్తున్న అమెరికా నూతన అధ్యక్షుడు ట్రంప్ ఇప్పుడు చేతల్లోకి దిగారు. సరైన పత్రాలు లేకుండా తమ దేశంలో ఉంటున్న భారత్‌కు చెందిన అక్రమ వలసదారుల్లో కొందరిని తొలి విడతగా వెనక్కి పంపేశారు. అమెరికాలోని టెక్సాస్‌లో శాన్ ఆంటోనియో నుంచి బయలు అమెరికన్ యుద్ధవిమానం బుధవారం మధ్యాహ్నం మన అమృత్‌సర్‌లోని అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగడంతో కొత్త అంకం ఆరంభమైంది. ఆ ఖరీదైన సీ–17 అమెరికా యుద్ధ విమానం నుంచి 104 మంది భారతీయ అక్రమ వలసదారులు వెనక్కి వచ్చినట్టు కథనం. వచ్చిన వారి పత్రాలనూ పరిశీలించి, ప్రాథమికంగా ప్రశ్నించి, వైద్యపరీక్షలు సైతం చేసి, ఎలాంటి నేర చరిత్రా లేదని నిర్ధరించుకున్నాక వారిని స్వరాష్ట్రాలకు పంపే పనిలో భారత పాలనా యంత్రాంగం నిమగ్నమైంది. ల గడచిన బైడెన్ హయాంలో 2024లో అమెరికాతో మన సంబంధాలు కొంత అడుగంటాక, తాజా ట్రంప్ ఏలుబడిలో వాటిని మళ్ళీ బలోపేతం చేసుకోవాలని మోదీ సర్కార్ భావిస్తోంది. ఈ పరిస్థితుల్లో ఈ అక్రమ వలసల అంశం కొంత చీకాకు పరిచేదే అయినా, అనివార్యతల్ని గ్రహించి, సహనంతో సమస్యల్ని చక్కదిద్దుకోవడమే భారత్ ముందున్న మార్గం. పత్రాలు లేకుండా ఉంటున్నవారిని సహించేది లేదని హెచ్చరిస్తూ వచ్చిన ట్రంప్ జనవరి 20న అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత అలాంటివారిని ఏరి ఏరి మరీ భారత్‌కు వెనక్కు పంపడం ఇది తొలిసారి. గతంలో, గ్వాటెమలా, పెరూ, హోండూరస్‌ల నుంచి చట్టవిరుద్ధంగా వలస వచ్చినవారిని తిరుగు టపాలో పంపేందుకు అమెరికా సైనిక విమానాన్ని వినియోగించింది. ఇప్పుడు మన విషయంలోనూ అదే చేసింది. వెనక్కి పంపేందుకు సిద్ధం చేసిన 15 లక్షల మంది జాబితాలో భారతీయులు 18 వేల మంది దాకా ఉన్నారట. అంటే, రానున్న నెలల్లో ఇలాంటి మరిన్ని విమానాల్లో వందల సంఖ్యలో మనవాళ్ళు వెనక్కి రానున్నారన్నది చేదు నిజం. అంటే, ఎంత స్నేహమున్నా అసలు సంగతికొచ్చే సరికి అగ్ర రాజ్యాధినేత భారత్‌తోనూ ముక్కుసూటిగానే ఉంటారన్నది సుస్పష్టం. నిజానికి, మెక్సికో, ఎల్‌సాల్వడార్‌ల తర్వాత అమెరికాలో అక్రమ వలసదారుల్లో అధిక సంఖ్యాకులు భారతీయులే. అక్కడ అలాంటి భారతీయుల సంఖ్య దాదాపు 7.25 లక్షలని ఓ లెక్క. తాజాగా వెనక్కివచ్చినవారిలో పంజాబ్ (30 మంది), హరియాణా (33), గుజరాత్ (33), తదితర రాష్ట్రాల వారున్నారు. వీరిలో పిల్లలు, మహిళలు కూడా ఉండడం గమనార్హం. ఆ మాటకొస్తే, అమె రికా ఇలా అక్రమ వలసదారులైన భారతీయుల్ని వెనక్కిపంపడం కొత్తేమీ కాదు. గత అక్టోబర్‌లోనూ వంద మంది పంజాబ్‌కు తిరిగొచ్చారు. 2023 అక్టోబర్ నుంచి నిరుడు సెప్టెంబర్ ఆఖరు వరకు మొత్తం 1100 మంది ఇలా ఇంటి ముఖం పట్టినవారే! అగ్రరాజ్యాన్ని కలలస్వర్గంగా ఊహించుకుంటూ, అక్కడ జీవనం బాగుంటుందనే ఆశతో, డాలర్ల సంపాదనపై ఆకర్షణతో అక్కడకు సక్రమంగానో, అవసరమైతే అక్రమంగానో వెళ్ళి, స్థిరపడాలనే ధోరణి చాలాకాలంగా ఉన్నదే. ఒక లెక్క ప్రకారం ప్రపంచపు పెద్దన్న పంచన చట్టప్రకారమే దాదాపు 50 లక్షల మంది భారత జాతీయు లున్నారంటే మన అమెరికా మోజు ఎంతో అర్థం చేసుకోవచ్చు. దీర్ఘకాలంగా మన భారతీయుల్లో అంతకంతకూ అధికమవుతూ వచ్చిన ఆ మోజు ఫలితమే –అధికసంఖ్యలోని అక్రమ వలసలు. ముఖ్యంగా, పంజాబ్ లాంటి ప్రాంతాల నుంచి అలా వెళ్ళేవారు మరీ ఎక్కువ. స్థానిక పంజాబీ జాతీయంలో చెప్పాలంటే 'డాంకీ రూట్స్'లో (వాహనాలు మారుతూ ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళుతూ) అమెరికా చేరుకుంటారు. విదేశాల్లో బతుకు తెరువుకై తపిస్తున్న వ్యక్తుల ఆశల్ని సొమ్ము చేసుకుంటూ, ట్రావెల్ ఏజెన్సీలు భారీగా లక్షల్లో డబ్బు గుంజి, దొంగ వీసాలతో వారిని ఇలా దేశాల హద్దుల్ని దాటిస్తుంటాయి. సగటున ఏటా 90 వేల పైచిలుకు భారతీయులు ఇలా అక్రమంగా అమెరికాలో ప్రవేశించబోయి, పట్టుబడుతున్నారు. తల తాకట్టుపెట్టి, సరైన పత్రాలు లేకుండానే అందరి కళ్ళుగప్పి అలా హద్దులు దాటి వెళ్ళిన పలువురికి ఇప్పుడు కల చెదిరింది. ట్రంప్ రాకతో వారి కథ మారింది. చాలామందికి కన్నీరే మిగిలింది. తగిన పత్రాలు లేకుండా అమెరికాలోనే కాదు, ఏ దేశంలోనైనా ఏ జాతీయులు నివసించినా అది తప్పే. శిక్షార్హమైన నేరమే. ఇంతకాలం చూసీచూడనట్టు చెల్లిపోయినా, అమెరికాను మళ్ళీ గొప్ప దేశంగా తీర్చిదిద్దుతానంటూ ఇప్పుడు రెండోసారి పగ్గాలు చేపట్టిన ట్రంప్ ఖడ్గప్రహారం చేయడాన్ని తప్పుపట్టలేం. అందుకే, బాధితులు భారతీయులైనా మన దేశం మారుమాట్లాడ లేకపోతోంది. ఆ మాటకొస్తే, వ్యవస్థీకృత నేరాలకు దారి తీస్తున్నట్లు భావిస్తున్న అక్రమ వలసలకు భారత్ వ్యతిరేక మని మన విదేశాంగ శాఖ నొక్కి వక్కాణించాల్సి వచ్చింది. అదే సమయంలో భారతీయుల పునరా గమనానికి వీలు కల్పిస్తామనీ చెప్పాల్సి వచ్చింది. వాణిజ్య సుంకాల విధింపు సహా అనేక విష యాల్లో ట్రంప్ దూకుడు మీదున్న తరుణంలో అమెరికాతో దీర్ఘకాలిక స్నేహసంబంధాలకు ఇబ్బంది కలగకుండా మన దేశం ఆచితూచి వ్యవహరించక తప్పదు. ఆ కోణం నుంచి చూసినప్పుడు భారత్ వైఖరి సమంజసమే కాదు సహజం కూడా! అయితే, ఈ అక్రమ వలసల్ని ఆపాలంటే, అమాయకుల ఆశను సొమ్ము చేసుకొనే అక్రమార్కుల పనిపట్టాలి. అంతకన్నా ముఖ్యంగా, ఆశల పల్లకీలో అగ్రరాజ్యం వైపు ఉరికే మనవాళ్ళకు గౌరవప్రదమైన ఉపాధి, ఉద్యోగావకాశాలిక్కడే కల్పించడంపై పాలకులు దృష్టిపెట్టాలి. చిత్తశుద్ధితో అది చేయనంతకాలం ఈ డాలర్‌డ్రీమ్స్ కథలు కంచికి చేరవు!

# ఒప్పంద కార్మికులందరిలోనూ స్త్రీల పాత్ర



ఎక్కడికి పోవాలో తెలియక ఫిజీకి వెళ్లారు. ఎన్నో మూగజీవాల మాదిరిగా వారిని తోటలకు కేటాయించారు. ఇచ్చిన పని సంతృప్తికరంగా చేయకపోతే, వారిని తిట్టడం, కొట్టడం, జరిమానా వేయడం, జైలుకు పంపడం జరుగుతోంది. తోటల జీవితం వారి ప్రవర్తనను వారి ఆకారాల్ని సైతం మారుస్తోంది. కొందరు నలిగిపోయి, పగిలిన హృదయంతో, మరికొందరు నీరసంగా, మరికొందరు కఠినంగా చెడుగా తయారవుతున్నారు. ఒప్పంద స్త్రీలు వారి పని ముగించుకొని తిరిగి వెళ్తున్నప్పుడు, మొదటిసారి నేను చూసిన దృశ్యాన్ని ఎన్నటికీ మరచిపోలేను. ఆ స్త్రీల ముఖాలు నన్ను వెంటాడుతున్నాయి' అని మెథడిస్ట్ మిషనరీ హన్నా డడ్లీ బాధపడ్డారు. బ్రిటిష్ సామ్రాజ్య చరిత్రలో బానిసత్వం ఏదో ఒక రూపంలో ఎక్కువ భాగం ఆఫ్రికా, కరేబియన్ దేశాలలోనే కొనసాగింది. అది ఒక సంస్థగా 1572%–%1834ల మధ్య, దాదాపు రెండున్నర శతాబ్దాలు నడిచింది. బానిసత్వం రద్దయాక దాదాపు 80 సంవత్సరాలు 1838%–%1917ల మధ్య, బ్రిటిష్ ప్రభుత్వ సమయంలో, ప్రపంచంలో 20 దేశాలకు, 13 లక్షల మంది ఒప్పంద కార్మికులుగా మనదేశం నుంచే పంపించబడ్డారు. ఒప్పంద కార్మికులుగా వెళ్లిన వారిలో పురుషులు, స్త్రీలు, పిల్లలు అందరూ ఉన్నారు. వారందరూ కనీసం అయిదేళ్లు అక్కడ చెరకు తోటల్లో పని చేసేందుకు ఒప్పందం మీద వెళ్లినవారు. సాధారణంగా తమ ఒప్పందాలను పూర్తి చేసి తిరిగి వెళ్లే ఒంటరి పురుషులనే తోటల యజమానులు, వ్యవసాయ కార్మికులుగా ఇష్టపడ్డారు. మొత్తం కుటుంబాల నియామకాలను కూడా వారు వ్యతిరేకించారు. మహిళా ఒప్పంద కార్మికులకు వ్యతిరేకంగా ఉండేవారు. ప్రధానంగా శారీరకంగా బలమైన స్త్రీ కార్మికుల కోసమే వెతికేవారు. తొలి రోజుల్లో కారణాలు ఏమైనప్పటికీ, కార్మికులుగా మహిళలు ఎంత ఉపయోగకరంగా ఉంటారనే దాని గురించి యజమానులు ఆందోళన చెందారు. వారి పనుల దృష్ట్యా, స్త్రీని ఒక ప్రమాదకారిగా కూడా భావించారు. ఎందుకంటే గర్భం, పిల్లలను కనడం మూలాన, తక్కువ ఉత్పాదకతకు వారు కారణం అవుతారని. అయినా కార్మిక శక్తిని 'స్థిరపరచడానికి' వారికి స్త్రీ అవసరం అయింది. ఏది ఏమైనా స్త్రీలు ఎవరైనా, ఏ పరిస్థితుల్లో ఉన్నా వారికి కావలసింది ఉత్పాదక కార్మికులు మాత్రమే.

ఒప్పంద కార్మికులందరిలోనూ స్త్రీల పాత్ర, ఎక్కువైనది ముఖ్యమైనది కూడానూ. ఉద్యోగిగా, భార్యగా, తల్లిగా, లేదా ఒంటరి మహిళగా, తోటలలో పని చేయడంతో పాటు ఇంటిపని కూడా చేసుకోవాలి. రోజంతా, అలా వారికి రెట్టింపు పని. అంతే కాకుండా తెలియని ప్రదేశంలో, కొత్త వాతావరణంలో, ఇంతకు ముందెన్నడూ తెలియని ఇతర ఒత్తిడులనూ అనుభవించాలి. ఒప్పంద కార్మికులలో చాలా మంది ఒంటరి మహిళలు, యువ వితంతువులు, యుక్తవయస్సులో ఉన్న బాలికలు, ఇతర నిరాశ్రయులైన మహిళలు వారి కుటుంబాలచేత విడిచిపెట్టబడ్డ వారు, లేదా వివిధ కారణాలతో వారే కుటుంబాల నుండి దూరమైనవారు. సాధారణంగా సామాజికంగా పితృస్వామ్య కట్టుబాట్ల మూలాన విడదీయబడ్డవారే అందులో ఎక్కువ. వారు ఒప్పంద మార్గాన్ని ఎంచుకున్నందుకు వివిధ కారణాలు ఉన్నాయి. కొంతమంది స్త్రీలకు, అది కొత్త జన్మ, కొత్త గుర్తింపును కోరుకునే ప్రయత్నం. ఇక్కడి వింత మనుషుల ప్రపంచం నుండి తప్పించుకునే మార్గం. వితంతువులు సతి నుండి తప్పించుకున్నారు, మరికొందరు బలవంతపు వివాహాల నుండి తప్పించుకున్నారు. సాంస్కృతిక అణచివేత, పితృస్వామ్యం, కుల ఆధారిత సమాజపు కట్టుబాట్ల నుండి తప్పించుకోవడానికి, భారతీయ స్త్రీలు మెరుగైన జీవితపు ఆశతో ఒప్పందాన్ని ఎన్నుకున్నారు. అయితే అది ఎవరికీ తెలియకుండా జరిగిన వ్యవహారం. దేశాంతర గమన డిపోలకు చేరిన దగ్గరనుంచి, ఇరుకైన చెక్క ఓడలలో ప్రయాణం మొదలుకొని, చేరినచోటవరకూ మహిళలు ఊహించలేని కష్టాలు, వేధింపులు సవాళ్లను ఎదుర్కొన్నారు భరించారు. చాలా మందికి, కాలా పానీగా పిలుచుకున్న పిచ్చి సముద్రమే వారు చూసిన మొదటి దృశ్యం. ఓడ కెప్టెన్, ఓడలో వైద్యుడు లేదా సిబ్బంది భారతీయులను దుర్భాషలాడడం అవమానించడం లాంటి అనేక ఉదంతాలు వెలుగుచూసాయి. మహిళలు, ముఖ్యంగా ఒంటరి మహిళలు, ఎలాంటి అవకాశం వారు తీసుకుంటారోనన్న భయంతో పయనించేవారు. ఓడ అధికారులు కోరిన ఒక నిర్దిష్ట పనిని నిర్వహించడానికి నిరాకరించినందుకు గొలుసులతో బంధించబడిన ఒక మహిళ గొలుసుల నుంచి బయటపడ్డాక సముద్రంలో దూకి ఆత్మహత్య చేసుకుంది. చాలా మంది యువతులు ఓడలో అలా అమానవీయమైన ప్రవర్తన, చిత్రహింసలు భరించలేక సముద్రంలో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. మంచి భవిష్యత్తు కోసం వెతుకుతున్న ఆ యువతుల జీవితాలు క్రూరంగా ఆగిపోవడమే కాదు, అది ఒక దారుణమైన విషయంగా వారు చరిత్ర పుస్తకాల నుండి కూడా అదృశ్యమయ్యారు. వలస అధికారుల మనస్సులో, ఒప్పంద కార్మికులు ప్రత్యేకించి స్త్రీలు, కేవలం సరకులు లేదా వస్తువులు, సంఖ్యలుగా పరిగణించబడ్డారు తప్ప మానవులుగా కాదు. వారి దుర్బలత్వం తీవ్రంగా దుర్వినియోగమయింది. అలాంటి దాడులకు వ్యతిరేకంగా ఎలాంటి రక్షణా వారికి లేకుండా పోయింది. ఒప్పంద కార్మికులుగా చేరిన ప్రదేశంలో, జాత్యహంకారంతో పాటు స్త్రీవివక్షను కూడా స్త్రీలు భరించారు. స్త్రీల కొరత మూలంగా అనధికారిక బహుభార్యత్వ వ్యవస్థ, సాంప్రదాయ విలువలను సవాలు చేసి, మహిళలకు తప్పించుకోలేని పోటీని, తోటల పనులలో చాలా బలంగా అక్కడ ఉండింది. కానీ భార్య వైవాహిక విశ్వసనీయత ఆమె భర్తకు తప్పనిసరి కావడం, ఒక భార్య వ్యభిచారం చేసినట్లు అనుమానించినట్లయితే, అది క్రూరమైన పరిణామాలకు దారి తీసేది. తోటలలో పని చేసే పురుషుల అనాగరిక, రక్త దాహంతో కూడిన స్వభావానికి రుజువుగా 'భార్య' హత్యలతో, మహిళలు 'బహుళ అణచివేతలకు' గురయ్యారు. 'లైంగిక దోపిడీకి, అతి దోపిడీకి, స్వేచ్ఛ నిరాకరణ'కు, ఒప్పంద వ్యవస్థలో మహిళలు, విస్తృత స్థాయిలో బాధితులయారు. తోటల్లో పరిస్థితులు, స్త్రీలను పురుషుల మీద ఆధారపడేలా చేసాయి. మహిళా కార్మికులు తోట యజమానుల దోపిడీకీ సైతం గురయ్యారు. నివసించడానికి వారికి సరైన స్థలాలు లేవు. గర్భధారణ సమయంలో ఎటువంటి సెలవులూ లేవు. వారు పురుషుల గుడిసెలలో ఉండాలి లేదా వారి జీవన భాగస్వాములను మార్చుకోవాలి. అనేక సందర్భాల్లో వారు పునరుత్పత్తి రూపాలుగా భావించబడ్డారు. ఫిజీ, సురినామ్ మొదలైన దేశాల్లో కార్మికులు లైంగిక అసూయతో హత్యలు, భార్యను నరకడం, ఆత్మహత్యలు చేసుకోవడం లాంటి కారణాలను చూపించిన సందర్భాలు అనేకం. చాలా అత్యాచారాలు, ఇతర రకాల లైంగిక బలవంతాలు జరుగుతున్నాయనే వాస్తవాన్ని, తోటల యజమానులు ఎన్నడూ అంగీకరించలేదు. మహిళలు చెరకు పొలాల్లో లేదా యూరోపియన్లకు గృహ కార్మికులుగా ఎక్కువ గంటలు పనిచేసేవారు. రోజుకు తొమ్మిది గంటలు ఉండాల్సిన వారి పని, రోజుకు పదమూడు గంటలకు పొడిగించారు. ముఖ్యంగా మహిళల పట్ల వారు కఠినంగా వ్యవహరించేవారు. చాలా మంది క్రైస్తవ మిషనరీలు, పగటి నుండి చీకటి పడే వరకు ఎక్కువ గంటలు చెరకు పొలాల్లో మహిళలు పని చేయడాన్ని తరచుగా ఖండిస్తూనే ఉండేవారు. పాలిచ్చే పిల్లలతో ఉన్నవారు 11 గంటల పాటు పొలాల్లో ఉంటున్నారని ఆధారాలు సమర్పించారు. స్త్రీలు ఎక్కువగా పని చేయలేరు అని వాదించినా, చెరకు పొలాల్లో ఎక్కువ గంటలు పని చేయడం, కలుపు తీయడం వల్ల వారిమీద హానికరమైన ప్రభావాన్ని కొందరు తప్పించుకోలేకపోయారు.

అయినా అవేవీ యజమానుల మీద పనిచేసేవి కావు. గర్భిణీ స్త్రీలు ఏడు నెలల పాటు పని చేయడం కొనసాగించారు. ఆ తర్వాత మళ్లీ పనిని ప్రారంభించే వరకూ వారి రేషన్ నిలిపివేసేవారు. పని చేయలేని లేదా అనారోగ్యంతో ఉన్నవారికి కూడా రేషన్ నిరాకరించారు. సామాజిక%–%ఆర్థిక పరిస్థితులు కుటుంబ జీవితాన్ని అనిశ్చితంగా మార్చేవి. మహిళలు తరచుగా అన్నింటికీ బాధ్యులయేవారు. తమ పిల్లలకు ఆహారం అందించడంలో నిరంతరం కష్టాలను వారు ఎదుర్కొనేవారు. రక్షణ కోసమో, జీవనాన్ని సాగించుకునేందుకో స్త్రీలు, కొన్నిసార్లు పురుషులకు దగ్గర కావల్సి వచ్చేది. బతకడానికి తీరని లోటుతో ప్రవర్తించిన అలాంటి స్త్రీలను పురుషులు 'రైస్%–%కుక్కర్లు' అని పేరు పెట్టారు. చెరకు తోటలలో పనిచేయడానికి, స్త్రీలకు అవకాశాలు ఉన్నప్పటికీ, చెరకు పరిశ్రమ బయట, మగవారికి ఉన్నన్ని అవకాశాలు స్త్రీలకు లేవు. 1880లలో స్త్రీలు నానీలుగా, టాయిలెట్లను శుభ్రం చేసేవారిగా, ఇంటి పనుల కోసం నియమించబడ్డారు. దారుణమైన పరిస్థితుల్లో భారతీయ స్త్రీలు జీవించారు. వారి వేతనాలు తక్కువగా ఉండేవి, కొన్నిసార్లు చెల్లించబడేవే కావు. ఆ ఇంటి యజమానులు వారిని బానిసలుగా చూసేవారు. ఒప్పందానికి సంబంధించిన రెండు అత్యంత మొండి సమస్యలకు మహిళలు బాధ్యత వహించారు. ఒకటి హృదయాన్ని కదిలించే అధిక శిశుమరణాలు, ముఖ్యంగా 1890లలో, దాదాపు నాలుగింట ఒక వంతు మంది పిల్లలు, పుట్టిన మొదటి సంవత్సరంలోనే మరణించారు. అధికారులు దానికి భారతీయ తల్లుల మీదే నిందలు వేశారు. వారి చెడునడవడిక, ప్రబలమైన వ్యభిచారం, పేలవమైన పరిశుభ్రత కారణంగా 'మాతృ ప్రవృత్తి' లోపించిందని వారు ఆరోపించారు. కఠినమైన తోటల పెంపకంలోని దినచర్యే ఈ విపత్తుకు కారణమని మరి కొందరు అన్నారు. అనేక సందర్భాల్లో సౌకర్యమైన వసతే కాదు, స్నాన సదుపాయాలు కూడా ఉండేవి కాదు. ఒప్పంద కార్మికులు బహిరంగ స్నానం చేయవలసి వచ్చేది. కనీస వసతిలేని సౌకర్యాలులేని మురికివాడల్లో గుడిసెల్లాంటి ఇళ్లల్లో పిల్లల పెంపకం, స్త్రీలు ప్రసవించిన వెంటనే తిరిగి పొలాల్లోకి పనికి వెళ్లాలని ఒత్తిడి చేయడం, కొంకిపురుగు విరేచనాలు, రక్తహీనత వంటి బలహీనపరిచే అంటు వ్యాధుల ప్రాబల్యం మూలంగా చాలా మంది తల్లులు, పిల్లలతో సహా భారీ సంఖ్యలో మరణించే వారు. తోటల మీద మానవ జీవితాలను అత్యధికంగా ఈ వ్యాధులు బలి తీసుకునేవి. భారతీయ స్త్రీలు స్వదేశానికి తిరిగి వచ్చి ఉంటే, వారు వెళ్ళే ముందు అనుభవించిన కళంకం, అణచివేత, కష్టాలూ మరింత ఎక్కువ అయి ఉండేవి. 'అనాగరిక పర్యాటకుల్లా లేదా యాత్రికుల్లా' ఒప్పంద వలస స్త్రీ కార్మికుల కథలూ వారూ మరుగున పడిపోయారు.

# ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా మేడారం

ప్రయాగరాజ్‌లో అత్యంత వైభవంగా జరుగుతున్న కుంభమేళా నేపథ్యంలో మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను జాతీయ పండుగగా ప్రకటించాలనే డిమాండ్ మరోసారి తెరపైకి వచ్చింది. దేశంలోనే ఆ మాటకొస్తే ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన మేడారం జాతరకు కేవలం నాలుగురోజుల్లోనే కోటిన్నర మంది భక్తులు హాజరవుతారు. వీరిలో దాదాపు 60శాతం మంది గిరిజనులు, 30శాతం మంది అట్టడుగు వర్గాల వారు ఉంటారు. కనీస సౌకర్యాలు లేకున్నప్పటికీ కేవలం గిరిజన దేవతలైన సమ్మక్క సారాలమ్మ, గోవిందరాజు పగిడిద్ద రాజు, జంపనల ఆత్మబలిదానాలను గుర్తు చేసుకుంటూ వారిని దర్శించుకునే అపురూప ఘట్టం రెండేళ్లకోసారి ఆవిష్కృతమవుతుంది. ఫిబ్రవరి 12 నుంచి సంక్షిప్తరూపంలో మినీజాతర జరుగుతుంది. మేడారం జాతరకు తెలంగాణ, ఆంధ్రప్రాంతాలతో పాటు, ఛత్తీస్‌గఢ్ నుండి గుత్తి కోయలు, ఆదివాసీలుబీ జార?ండ్, మహారాష్ట్ర నుంచి గోండులు, కోయలు, లంబాడాబీ మధ్యప్రదేశ్ నుంచి బిల్లులు, రతీసాగర్ గోండులుబీ ఒరిస్సా నుంచి సవర ఆదివాసీలు కూడా పెద్ద ఎత్తున తరలివస్తారు. ప్రపంచంలో ఆదివాసీలు ఇంత పెద్ద ఎత్తున హాజరయ్యే వేడుక మరొకటి లేదు. ఆదివాసీలు కాకుండా ఇతర మత, వర్గ, వర్ణాల వారు కోట్లాదిగా హాజరయ్యే ప్రార్థనాలయాలు, పూజా స్థలాలు–శబరిమల, మక్కా, జెరూసలేం, కుంభమేళా, తిరుపతి వంటివి–ఉన్నాయి. కానీ ఏమాత్రం కనీస సౌకర్యాలు లేకుండా, దట్టమైన అటవీ ప్రాంతంలో, కేవలం కొయ్యలను కోయ దేవతలుగా భావిస్తూ పూజించడానికి కోటిన్నరమంది రావడం ప్రపంచంలోనే మరెక్కడా కానరాదు. అందుకే, దీనిని, అత్యంత అరుదైన జన జాతరగా భావించవచ్చు. ప్రస్తుతం జరుగుతున్న ఏర్పాట్లకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం



రూ.7500కోట్లతో వివిధ సౌకర్యాలను కల్పించింది. ఈ మహామేళావల్ల ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి 25 వేల కోట్ల ఆదాయం లభిస్తుందని అంచనా. మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు కూడా జాతీయ హోదా కల్పిస్తే గిరిజన జిల్లాగా పేరొందిన ములుగు జిల్లా రూపురేఖలు మారడమే గాక, ఆదివాసీ గిరిజన కుటుంబాలు ఆర్థిక పురోభివృద్ధిని సాధిస్తాయి. జాతర మేడారం కుగ్రామంలో సాగడం, నాలుగు రోజులపాటు జరిగే ఈ జాతరకు కోటిన్నర మంది హాజరు కావడం, పూర్తిగా గిరిజన సంస్కృతీ, సాంప్రదాయాలను ఈ జాతరలో అనుసరించడం తదితర కారణాలు దేశ విదేశీ పర్యాటకులను ఆకర్షించడానికి అనువుగా ఉన్నాయి. ఇటీవలే మన రాష్ట్రంలోని సుప్రసిద్ధ కాకతీయ కట్టడం రామప్ప రుద్రేశ్వరాలయానికి యునెస్కో గుర్తింపు లభించింది. ఇదే కోవలో యునెస్కో ఇంటాంజిబుల్ కల్చరల్ విభాగం క్రింద మరో అద్భుతమైన గిరిజన సాంస్కృతిక వేడుకగా నిలిచే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు కూడా అంతర్జాతీయ గుర్తింపు లభించేందుకు అన్ని అర్హతలూ ఉన్నాయి. మేడారం జాతరను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్ర పండుగగా ప్రకటించడంతో పాటు తాడ్వాయి మండలానికి సమ్మక్క సారలమ్మ పేరు పెట్టింది. ఈ జాతరను జాతీయ పండుగగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వంతోపాటు ఆదివాసీ, గిరిజన సంఘాలు ఎంతోకాలంగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. అటు చారిత్రక శిల్పసంపద ఉన్న రామప్ప దేవాలయం, ప్రకృతి సౌందర్యంతో అలరాడే లక్నవరం చెరువు, విస్తారమైన అటవీప్రాంతం, వేలసంవత్సరాల నాటి శిలాజాలు ఉన్న పాండవుల గుట్ట, సహజంగా పారే గోదావరీ నదీ... ఇలా ప్రతీ అంశంలోనూ ప్రత్యేకత గాంచిన ములుగు జిల్లాలోని మేడారం జాతరకు కూడా జాతీయ గుర్తింపు లభించేందుకు అన్ని అర్హతలున్నాయి. ఈ గుర్తింపు లభిస్తే మేడారం జాతరపై అధ్యయనం చేయడానికి, ఇక్కడి గిరిజన, ఆదివాసీ సంస్కృతిని తెలుసుకోవడానికి వివిధ దేశాలనుండి పర్యాటకులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉంది. రామప్పకు వరల్డ్ హెరిటేజ్ హోదా దక్కడంలో కేంద్ర ప్రభుత్వం కీలక పాత్ర వహించింది. ఇప్పుడు మేడారం జాతరను జాతీయ పండగగా ప్రకటిస్తే దేశంలోని ఆదివాసీ గిరిజనుల పూర్తిస్థాయిలో మద్దతు లభించే అవకాశం కూడా ఉంటుంది.

# కాళేశ్వర ముక్తేశ్వరుడికి మహా కుంభాభిషేకం





## – సతీ సమేతంగా పాల్గొన్న ఐటీ మంత్రి శ్రీధర్ బాబు

**అగ్నిధార న్యూస్ మంథని :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్ పూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో ఆదివారం సచ్చిదానంద సరస్వతి స్వామి ఆధ్వర్యంలో మహా కుంభాభిషేకం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తుని తపోవన పీఠాధిపతి సచ్చిదానంద సరస్వతి స్వామి చేతుల మీదుగా ఈ మహకుంభా భిషేకం పూజలు ఘనంగా జరుగాయి. ఈ సందర్భంగా ప్రధాన ఆలయం, అనుబంధ ఆలయాలు, రాజగోపురాల కలశాల సంప్రోక్షణ పూజలు, మహాకుంభాభిషేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో తెలంగాణ రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, మంత్రి పొన్నం ప్రభాకర్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ పాల్గొన్నారు. ముందుగా స్వామివారి దర్శనానికి వచ్చిన మంత్రులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కల్యాణ మండపం వద్ద పీఠాధిపతికి స్వామివారి శేష వస్త్రాలు అందజేశారు. ఈ సంద ర్భంగా తుని పీఠాధిపతి సచ్చి దానంద సరస్వతి స్వామి అనుగ్రహభాషణం అందించారు. భక్తులందరికీ స్వామివారి ఆశీస్సులు ఉంటాయని, కాళేశ్వర స్వామి దర్శనం ముక్తి క్షేత్రంగా ప్రసిద్ధి పొందిందని ఆయన పేర్కొన్నారు.

# ఈనెల13 వరకు పత్తి కొనుగోలు




## రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి.

**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి )" :** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల మార్కెట్ కమిటీ పరిధిలోని అన్ని పత్తి కొనుగోలు కేంద్రాలలో ఈనెల 13 వరకు పత్తిని కొనుగోలు చేస్తారని రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి సూచించారు. మునిపల్లి మండలంలోని బుదేరా చౌరస్తాలో ఆయన మాట్లాడుతూ పత్తి కొనుగోలు కేంద్రాలు ముగిసినప్పటికీ రాయికోడ్ మార్కెట్ పరిధిలోని పత్తి మిల్లులు మాత్రం ఈనెల 13 వరకు పత్తి కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశం రైతులు సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ సూచించారు రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా బుధవారం వరకు పత్తి కొనుగోలు కేంద్రాలకు పత్తి అమ్ముకునే అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు ఆయన వెంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహేష్ ఉన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా ఉంటాం



## తాండ్ర అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** వెల్దండ మండలం కొట్ర గ్రామానికి చెందిన శ్యాపూరి గణేష్ ఇటీవల చారకొండ మండలం జూపల్లి గ్రామ సమీపంలో రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. బాధిత కుటుంబానికి తాండ్ర అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు కుటుంబ సభ్యులకు 100000 లక్ష రూపాయలు సహాయం చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కాయితి ఆశాదీప్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి 20,000 వేల రూపాయలు సహాయం చేసి కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు మిత్రులు పాల్గొన్నారు.

# గణేష్ కుటుంబానికి అండగా బాల్య స్నేహితులు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** వెల్దండ మండలం కొట్ర గ్రామానికి చెందిన శ్యాంపూరి గణేష్ గత వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న పదవ తరగతి స్నేహితులు కుటుంబానికి అండగా ఉంటామని, 1,57,000 రూపాయలు, ఇంటర్ స్నేహితులు 17500 రూపాయలు, పీజీ స్నేహితులు 30,000 రూపాయలు గణేష్ భార్య శివలీల కి అందజేయడం జరిగింది. కార్యక్రమంలో, మిత్రులు రాధా కృష్ణ, ప్రకాశం, మహేష్, ఆంజనేయులు, బాల కృష్ణ, భీమయ్య, రమేష్, మల్లేష్, ప్రశాంత్, రఫీ పాల్గొన్నారు.

# నూతన ఎంపీడీవో కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే

**అగ్నిధార న్యూస్మహమ్మదాబాద్:** మండల పరిపాలన సౌలభ్యం కోసం పరిగి నియోజకవర్గ మహమ్మదాబాద్ ను నూతన మండలంగా ఏర్పడిన మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని ఆదివారం స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలతో కలిసి ప్రారంభించిన వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి తదనంతరం చిన్నాయిపల్లి నుండి మంగంపేట తండా వరకు ఒక్క కోటి 35 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన బీటీ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి గండీడ్ మండలం గా ఉన్న మండలిని పరిపాలన సౌలభ్యం కోసం మహమ్మదాబాద్ ను నూతన మండలం గా ఏర్పాటు చేయడం జరిగింది. అధికారులు, నాయకులు, ప్రజలు సమన్వయంతో కలిసి మండల అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. మండలంలోని



ప్రాథమిక పాఠశాలలో తాత్కాలికంగా మండల పరిషత్ కార్యాలని ఏర్పాటు చేశారు. మండల ప్రజలకు అందుబాటులో ఉండే పక్కా భవనాన్ని నిర్మిస్తానని తెలిపారు. ఉమ్మడి గండీడ్ మండల ఎంపీవోగా విధులు నిర్వహిస్తున్న నరేందర్ రెడ్డిని మహమ్మదాబాద్ ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన నరేందర్ రెడ్డిని ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేఎం. నారాయణ, డిసిసి ఉపాధ్యక్షులు కమతం విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా, మండల తాహసిల్దార్ తిరుపతయ్య, ఉమ్మడి మండల ఎంపీడీవో దేవన్న వేణు గౌడ్, అధికారులు,మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయంకృషితో ఎదగాలి

## మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** కడ్తల్ మండల కేంద్రం లో యువత ఇతరులపై ఆధారపడకుండా స్వయంకృషితో ఎదగాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. యువత స్వయంకృషితో ఎదిగినప్పుడే దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందని తెలిపారు. కందుకూరు మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన మల్లేష్ ఆదివారం కడ్తాల్ మండల కేంద్రంలో నూతనంగా ప్రారంభించిన హరిహర విల్లర్స్ షాప్ ను ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వయం కృషితో నూతన వ్యాపారాన్ని ప్రారంభించిన మల్లేష్ ను శాలువా కప్పి సన్మానించారు . ఈ కార్యక్రమంలో, పిఏసిఎస్ చైర్మన్ వెంకటేష్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ నాయకులు పాండు శ్రీకాంత్ కిషన్ వినోద్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో డ్రైయినేజీ పనులు ప్రారంభం



## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** తలకొండపల్లి మండల పడకల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల తో కలిసి అండర్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో గ్రామంలో సీసీ రోడ్డు,మరియు అభివృద్ధి పనులు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జోగు రమేష్, మాజీ ఉప సర్పంచ్ శ్రీశైలం, కాంగ్రెస్ నాయకులు జగ్గారెడ్డి, తిరుపతి, రమేష్, రఘుపతి, గౌస్, రాఘవేందర్, మల్లేష్ విజయ్, కిరణ్, మహేష్, బండగల చందు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తా





## టాస్క్ సి ఓ ఓ ఐక్యత పౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండలం జంగారెడ్డిపల్లి గ్రామంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గ్రామంలో పర్యటిస్తూ నిర్మాణంలో ఉన్న హనుమాన్ దేవాలయాన్ని సందర్శించడం జరిగింది,ఈసంధర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామంలో పర్యటించడం సంతోషంగా ఉందని,నిర్మాణంలో ఉన్న హనుమాన్ దేవాలయ అభివృద్ది కి తన వంతు సహకారం అందిస్తానని,నియోజకవర్గ వ్యాప్తంగా ఐక్యత ఫౌండేషన్ ద్వారా దేవాలయాల అభివృద్ధికి సహకారం అందించామని,అందిస్తున్నామని,ముందు కూడా కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగాదేవాలయ కమిటీ సభ్యులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ని ఘనంగా శాలువాతో సత్కరించి,ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో,దేవాలయ కమిటీ సభ్యులు లింగారెడ్డి,అల్వాల్ రెడ్డి,సత్యనారాయణ రెడ్డి, పరమేశ్వర్,బన్నె శ్రీను,బన్నె శ్రీధర్,రాములు,ఎల్. ఆంజనేయులు,రామకృష్ణ లతో పాటు గ్రామస్తులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ శ్రీ శ్రీ వేదాద్రి లక్ష్మీనృసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవం

## స్వామివారి ఆశీర్వాదం తీసుకున్న టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలంవెల్జాల్ గ్రామం స్వయం భూ శ్రీ శ్రీ శ్రీ వేదాద్రి లక్ష్మీనృసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా జరుగుతున్న స్వామి వారి కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలోగౌరవ రాష్ట్ర పర్యాటక మరియు ఎక్సైజ్ శాఖామాత్యులు జూపల్లి కృష్ణారావు మరియుకల్వకుర్తి శాసన సభ్యులు శ్రీ కసిరెడ్డి నారాయణ రెడ్డి తో కలిసి. స్వామి వారి కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నఐక్యత ఫౌండేషన్ చైర్మన్టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి స్వామి వారి కళ్యాణం అనంతరంస్వామి వారి దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి,లక్మినృసింహ స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డ్ సభ్యులు బాలాజీ సింగ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి,శతాబ్ది టౌన్ షిప్ కాసు శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ అంబాజీ,కాంగ్రెస్ పార్టీ నాయకులు భక్తులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టర్

## చారి ట్రబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** కల్వకుర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాల పైన కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ ల పైన, కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతం చేసేలా గోడ పత్రికలను ముద్రించి రాత్రికి రాత్రే కల్వకుర్తి నియోజకవర్గం మొత్తం గ్రామ గ్రామాన,గిరిజన తండాల్లో గోడలకు అంటించడం జరిగింది. ఈ పోస్టర్లో కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను, వృద్ధులకు మరియు మహిళలకు యావత్ తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ గద్దెనెక్కడం కోసం ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు పోరాటం చేసే విధంగా పోస్టర్లో అంశాలను ముద్రించడం జరిగింది.

# మృతుల కుటుంబాలకు అండగా ఉంటా




## మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** కల్వకుర్తి మండలం తోటపల్లి గ్రామానికి చెందిన బంగారయ్య, నాగమ్మ,మహేష్ లు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. విషయతెలుసుకున్న మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు మృతుల కుటుంబాలకు అండగా ఉంటానని 6,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో, బాల్ జంగయ్య,భీమయ్య, పాల్గొన్నారు.

# మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేత

## ఉప్పల చారి ట్రబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కడ్తాల్ మండలంలోని ముద్విన్ గ్రామానికి చెందిన కంబాలపల్లి పాండయ్య అనారోగ్యంతో చికిత్స పొందుతూ మరణించాడు. గ్రామానికి చెందిన యువకులు ఉప్పల చారిట్రబుల్ ట్రస్ట్ చైర్మన్,తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ కి తెలియజేయడంతో వెంటనే స్పందించి ట్రస్ట్ ద్వారా కుటుంబ సబ్యులకు 3,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, గ్రామానికి చెందిన ఈర్లపల్లి మహేష్,ఈర్లపల్లి మల్లేష్,గురిగళ్ల మహేష్,సురేష్,వగ్గు రమేష్,రామకృష్ణ,నరేష్,మహేష్ లు పాల్గొన్నారు.

# అనాధలు లేని సమాజం నిర్మించాలి

**ప్రతి ఒక్కరూ తమకున్న దాంట్లో కొంత సహాయం చేయాలి**

**సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు, సమత ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల నాగేష్**

**సమతా ఫౌండేషన్ సభ్యుడు చీమల ఆనంద్ తల్లి జ్ఞాపకార్థం అనాధ పిల్లలకు అన్నదానం**

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం) :** మనమంతా అనాధలు లేని సమాజాన్ని నిర్మించడానికి కృషి చేయాలని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు, సమత ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల నగేష్ లు అన్నారు. ఈ మేరకు శనివారం రామగుండం మూడవ డివిజన్ న్యూ పోరట్ పల్లి కి చెందిన సమతా సైనిక దళ్ ఎన్టిపిసి పట్టణ ప్రధాన కార్యదర్శి చీమల ఆనంద్ మాతృమూర్తి చీమల కమల 11వ వర్ధంతిని గోదావరిఖనిలోని బాలల సంరక్షణ సంస్థ అనాధ పిల్లల మధ్యన జరుపుకుని అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల నగేష్ దంపతులు హాజరై ఆశ్రమంలోని 20 మంది చిన్నారులకు అన్నం వడ్డించారు.



అనంతరం వారు మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా, సహాయం చేసే చేతులే మిన్నా అని. తమ దగ్గర ఉన్నదాంట్లో ఇలాంటి చిన్నారులకు కొంత సహాయం చేయాలని అన్నారు. సమత ఫౌండేషన్ సభ్యుడు చీమల ఆనంద్ తన తల్లి జ్ఞాపకార్థం ఈ చిన్నారుల మధ్య వర్ధంతిని జరుపుకోవడం అభినందనీయమని అన్నారు అనాథలను నివారించడానికి సమాజం, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వం నుండి సమిష్టి కృషి అవసరం అని తెలిపారు. వారి కుటుంబాలను బలోపేతం చేయడం, పునరావాస కార్యక్రమాలను ప్రోత్సహించడం, ఇలాంటి ఆశ్రమాల వంటి స్వచ్ఛంద సంస్థలకు మద్దతు ఇవ్వాలన్నారు. పన్ను ఆదా చేసే విరాళాల ఎంపికలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా, మనం గణనీయమైన ప్రభావాన్ని చూపగలమన్నారు స్వచ్ఛందంగా, విరాళం ఇవ్వడం లేదా అవగాహనను వ్యాప్తి చేయడం ద్వారా ప్రతి ఒక్కరూ ఏదో ఒక విధంగా సహకరించవచ్చని తెలిపారు. అనాథలు లేని సమాజాన్ని నిర్మించడానికి మనమందరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమత సైనిక దళ్ నాయకులు, సమతా ఫౌండేషన్ సభ్యులు కుమ్మరి యువరాజ్, జిమ్మిడి అశోక్, చందనగిరి శివప్రసాద్, జిమ్మిడి శాంతి కుమార్, కాంగ్రెస్ పార్టీ మూడవ డివిజన్ అధ్యక్షులు ఈదునూరి మల్లేష్, ఈదునూరి జమున బాలల సంరక్షణ సంస్థ నిర్వాహకులు పోచంపల్లి రాజయ్య, ఆశ్రమంలోని చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

# మహిళలు బీసీల హక్కుల కోసమే అంబేద్కర్ న్యాయశాఖ మంత్రి కి రాజీనామా,

**సెషన్ కోర్టు గవర్నమెంట్ ప్లీడర్ మారే కిషోర్**

**పూలే అంబేద్కర్ అందరికీ ఆదర్శం,**

**ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఆర్ ఎం ఓ డాక్టర్ ధనాల చంద్రశేఖర్,**

**పూలే అంబేద్కర్ జ్ఞానమాలను నిరంతరం కొనసాగిస్తాం**

**తీట్లరమేష్ బాబుసీఈవో ఆలయ ఫౌండేషన్,**

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** దేశంలోని మహిళలందరికీ హిందూ కోడ్ బిల్లు ద్వారా సమాన హక్కు కావాలని, అదేవిధంగా బీసీలకు సమన్యాయం జరగాలని భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశించారని పెద్దపల్లి సెషన్ కోర్టు గవర్నమెంట్ ప్లీడర్ మారే కిషోర్ అన్నారు, గోదావరిఖని పట్టణంలో ప్రతి ఆదివారం నిర్వహించే మహాత్మ జ్యోతిరావు పూలే బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మారే కిషోర్, గోదావరిఖని ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఆర్ఎంవో డాక్టర్ చంద్రశేఖర్, ఆలయ ఫౌండేషన్ సీఈవో తీట్ల,రమేష్ బాబు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బొంకూరి మధు తో కలిసి పూలే, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు, ఈ సందర్భంగా మాట్లాడారు, మహాత్మ జ్యోతిరావు పూలే బాబాసాహెబ్ అంబేద్కర్లు కలలుగన్న రాజ్యాధికారం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు, సామాజికంగా ఆర్థికంగా సాంస్కృతికంగా విద్యాపరంగా రాజకీయంగా చైతన్యవంతులు కావాల్సిన అవసరం ప్రతి అనగారిన వర్గాలపై



ఉందన్నారు , సామాజిక మార్పు కోసం అన్ని వర్గాలు కలిసి పని చేయవలసిన తరుణం ఆసన్నమైందన్నారు, పూలే అంబేద్కర్ జ్ఞానమాల చాలా గొప్ప కార్యక్రమం అని అభినందించారు, బాబా సాహెబ్ అంబేద్కర్ నాడు పార్లమెంటులో మహిళలకు సమాన హక్కుల కోసం హిందూ కోడ్ బిల్లు బీసీలకు సమన్యాయం కోసం పార్లమెంట్లో ప్రస్తావన తీస్తే, బిల్లును రద్దు చేసేందుకు ఆనాటి పాలకులు వ్యవహరించారని ఆవేదన చెందారు, దానికి నిరసనగా బాబాసాహెబ్ అంబేద్కర్ తన న్యాయశాఖ మంత్రికి రాజీనామా చేసిన మహోన్నతుడు అన్నారు బాబాసాహెబ్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను ప్రతి ఒక్కరు పూర్తిగా తీసుకొని కొనసాగించాలని పిలుపునిచ్చారు అనంతరం మారే కిషోర్ ను, డాక్టర్ చంద్రశేఖర్,ను ఎండి నవాబ్ అబ్దుల్లాను ఘనంగా సన్మానించారు,, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ సీఈవో తీట్ల రమేష్ బాబు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పిడుగురాళ్ల కిష్టయ్య రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్ కో కన్వీనర్ గొర్రె నర్సింగరావు,, జిల్లా కోకన్వీనర్లు, పోగుల రంగయ్య, దుబాసి బొందయ్య, గద్దల శశిభూషణ్, అంతర్గాం మండల సీనియర్ నాయకులు ఉప్పులేటి పవన్ కుమార్, ఏఐటీయూసీ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు ఎంఎ కరీం,, ప్రధాన కార్యదర్శి శనిగరం చంద్రశేఖర్, ప్రముఖ కళాకారుడు ఇనుముల రాజమౌళి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎండి నవాబ్ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల సమ్మయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు పెరిక రవి మచ్చ గిరి పుల్లూరు మహేందర్ బాదే వెంకటేష్, కలవల రాజేశం తదితరులు పాల్గొన్నారు,,

# ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులకు ఘన సన్మానం



**నాయకులకు ఖురాన్ బహూకరణ**

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** దళిత బహుజన అణగారిన వర్గాల చైతన్యం సామాజిక మార్పు, కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, ఆలయ ఫౌండేషన్ సభ్యులను గోదావరిఖని పట్టణంలోని అశోక్ నగర్ లో గల జామా మసీద్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు, ఆదివారం విజిట్ అవర్ మసీద్ కార్యక్రమాన్ని చేపట్టారు, సమాజంలో ఐక్యత శాంతి సామరస్యం సోదర భావాన్ని పెంపొందించేందుకు జామా మసీద్ హైలే అదిష్ మజీద్ కమిటీ పని చేస్తుందని ముస్లిం పెద్దలు అన్నారు, ఇస్లాం ముస్లింల పట్ల ఉన్న అపోహలను తొలగించేందుకు విజిట్ అవర్ మసీదు కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు తెలిపారు, సమాజ హితము శ్రేయస్సు కోసం ముస్లిం సమాజం పనిచేస్తుందన్నారు, గోదావరిఖని ప్రాంతం తో పాటు హైదరాబాదు లాంటి మహానగరాల నుండి కూడా విజిట్ అవర్ మసీద్ కార్యక్రమానికి ముస్లిం పెద్దలు హాజరయ్యారని చేపట్టిన కార్యక్రమం విజయవంతమైందన్నారు,అనంతరం దళిత బహుజన అనగారిన వర్గాల కోసం పనిచేస్తున్న ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, నాయకులను మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు, పెద్దపల్లి సెషన్ కోర్టు, ప్రభుత్వ న్యాయవాది శ్రీమారే కిషోర్ ని , సీనియర్ జర్నలిస్టు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు ని, ఆల్ ఇండియా అంబేద్కర్ యువ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య ని, రాష్ట్ర ఉపాధ్యక్షులు, మైస రాజేష్ ని, ఆలయ ఫౌండేషన్ సీఈవో తీట్ల రమేష్ బాబు ని, సీనియర్ హైకోర్టు అడ్వకేట్ గొర్రె రమేష్ ని, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి బత్తుల శంకర్ ని, జిల్లా కమిటీ సభ్యులు ఎండి నవాబ్ గార్లను ఘనంగా సన్మానించారు ముస్లింల మత గ్రంథమైన ఖురాన్ ను అందజేశారు,, ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు, పొనుగంటి రాజనర్సు జూలా మోహన్ ,జామా మసీదు హైలే అదిత్ కమిటీ అధ్యక్షులు ,అబ్దుల్ రాహు , ముస్లిం పెద్దలు అబ్దుల్లా జావేద్ ఎస్ కె ఫారుక్ అబ్దుల్ అదీ ఫయాజ్ హకీమ్ ఎండి ఇస్మాయిల్ ,తదితరులు పాల్గొన్నారు

# ట్రూ ఫిట్ జిమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 3K రన్



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని :** ఎన్టిపిసి ఎఫ్.సి.ఐ ప్రాంతంలోని ప్రముఖ ఫిట్నెస్ సెంటర్ ట్రూ ఫిట్ జిమ్ ఆధ్వర్యంలో3K రన్ ఘనంగా నిర్వహించారు. 3K రన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి హాజరైనారు. ఆరోగ్య పరిరక్షణ, ఫిట్నెస్ పై అవగాహనపెంపొందించడమే లక్ష్యంగా ఈరోజు ఉదయం ఈ కార్యక్రమాన్ని ట్రూ ఫిట్ జిమ్ నిర్వాహకులు షకీల్ , ముజామిల్ మరియు దాసరి రాజలింగు, ఫక్రొద్దీన్ నేతృత్వంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజేపి నాయకులు కందుల సంధ్యారాణి మాట్లాడుతూ..."ఆరోగ్యమే అసలైన సంపద అని నేటి ఆధునిక జీవన శైలిలో యువత, మహిళలు, ఉద్యోగస్తులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి అన్నారు. నిత్యం వ్యాయామం, నడక, జిమ్వంటిశారీరకకార్యకలాపాలను అలవాటు చేసుకుంటే ఆరోగ్యంగా జీవించవచ్చునని తెలియజేసారు. నేటి యువత మాదకద్రవ్యాలకుబానిసలవుతూ భవిష్యత్తును నాశనం చేసుకునే ప్రమాదంలో ఉన్నారని ఆవేదన చెందారు..యువతే దేశ భవిష్యత్తు అని,వారికి సరైన మార్గనిర్దేశం చేస్తేనే బలమైన సమాజం ఏర్పడుతుంది అన్నారు. అందుకే ప్రతి తల్లిదండ్రి, ఉపాధ్యాయుడు, సమాజంలోని పెద్దలు బాధ్యతగా వ్యవహరించి యువతని డ్రగ్స్ నుండీ కాపాడాలని కోరారు.

ఈ తరహా కార్యక్రమాలు ప్రజల్లో ఫిట్నెస్ పట్ల ఆసక్తిని పెంచుతాయి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో గాసిగంటి సుధాకర్, రాఘవరెడ్డి,సింగం కిరణ్,ఆముల సరణ్,తాజ్,అశొక్,ఆసీఫ్,మాజిద్,సలీం,గౌస్,శ్రీకాంత్,ప్రణయ్,సనత్,వినయ్,సమీరా,అంజలి,గాయత్రి,నీలోఫర్ హుదా,తపస్వీ,మంజు,అతీయా తదితరులు పాల్గొన్నారు..

# ప్రజల కోసం పని చేస్తా



**అగ్ని ధార న్యూస్ సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని శాస్త్రి నగర్ లోని ప్రజల కోరిక మేరకు 278 సర్వే నంబర్ లో ఉన్న 30 గుంటల భూమిని 229 సర్వేనెంబర్ లోకి బదిలీ చేయడంతో ఆదివారం రోజున శాస్త్రి నగర్ వాసులు ఏర్పాటు చేసిన కృతజ్ఞత, అభినందన, ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పెద్దపల్లి శాసనసభ్యులుచింతకుంట విజయరమణా రావు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్థానికుల ఇండ్ల ముందు కేటాయించబడి ఉన్న స్థలాన్ని మరోచోటికి మార్చుతానని గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు చర్యలు తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజల కోసమే పని చేస్తానని కష్టసుఖాల్లో పాలుపంచుకోవడమే తన విధానమని ఆయన స్పష్టం చేశారు. శాస్త్రి నగర్ లో రూ.2.50 కోట్లతో అభివృద్ధి పనులను దశలవారీగా చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. 278 సర్వే నంబర్ లోని స్థలాన్ని ప్రజా అవసరాల కోసమే వినియోగించడం జరుగుతుందని స్పష్టం చేశారు. మాజీ సర్పంచ్ సాయిలు పద్మ, మార్కెట్ కమిటీ మాజీ సాయిరి మహేందర్ దంపతుల ఆధ్వర్యంలో శాస్త్రి నగర్ వాసులు ఎమ్మెల్యేనుఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే పనితీరుకు ఆకర్షితులై శాస్త్రి నగర్ కు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బండ రంగస్వామి, బండ నాగరాజు, బండ రాజ్ కుమార్, నక్కల రమేష్, కూకట్ల దేవేందర్, కూకట్ల తిరుపతి, రేవెల్లి శివాజీ, పర్వతం శేఖర్, బండ శంకర్లకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనానికి పాల్పడిన వ్యక్తి అరెస్ట్

**24 గంటల్లోనే చాకచక్యంగా దొంగను అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**అగ్ని ధార న్యూస్ సుల్తానాబాద్:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో గల మందుల దుకాణ సముదాయంలో దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని 24 గంటలు గడవక ముందే పోలీసులు అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించారు. ఎస్సై శ్రావణ్ కుమార్ కథనం ప్రకారం మండల కేంద్రంలోని శాస్త్రి నగర్ కు చెందిన పాత దొంగ వేముల భవాని ప్రకాష్ అలియాస్ బబ్లు గతంలో టిఫిన్ సెంటర్ నిర్వహించేవాడని జల్సా జీవితానికి అలవాటు పడి టిఫిన్ సెంటర్ లో వచ్చిన డబ్బు సరిపోకపోవడంతో సులువుగా డబ్బు సంపాదించాలనే లక్ష్యంతో దొంగతనాలు ఎంచుకొని గతంలో అనేకసార్లు జైలు జీవితం గడిపి తిరిగి వచ్చి మళ్లీ దొంగతనాలు చేసేవాడని శనివారం మండల కేంద్రంలోని శివశంకర్ మెడికల్ హాల్ లో రాత్రి సమయంలో దుకాణం మూసి ఉండడాన్ని గమనించి షట్టర్ కు వేసిన తాళం రాడ్ తో పగలగొట్టి లోపలికి ప్రవేశించి కౌంటర్లో ఉన్న 24 వేల రూపాయలు ఒక సెల్ ఫోన్ చోరీ చేయగా చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులు 24 గంటలు గడవకముందే పూసల రోడ్డులో మధ్యాహ్నం సమయంలో అనుమానాస్పదంగా తిరుగుతుండగా అదుపులోకి తీసుకొని పోలీసులు తమదైన పద్ధతిలో విచారించగా దొంగతనం చేసినట్లు అంగీకరించడంతో 18 వేల రూపాయలు సెల్ ఫోన్ రికవరీ చేసి కేసు నమోదు చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

# ఆదివరాహస్వామి క్షేత్రంలో భక్తుల సందడి..!



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని స్వయంభూగా నల్ల రాతి బండ పై "వరాహ"రూపంలో వెలిసిన ఆదివరాహస్వామి క్షేత్రంలో ఆదివారం భక్తుల సందడి నెలకుంది. స్వామి వారి క్షేత్రం చుట్టూ ప్రదక్షణాలు చేసి, అలాగే ఆలయం ఆవరణలో గల సుబ్రహ్మణ్య స్వామి, నాగదేవత, స్వామి వారి పాదముల చుట్టూ ప్రదక్షిణలు చేసి మొక్కులు ముక్కుకున్నారు. మరికొంత మంది భక్తులు తమ కోర్కెలు ఫలించాలని స్వామి వారికి ముడుపులు కట్టారు. హారతి, ఆశీర్వచనాలు తీసుకున్న అనంతరం భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయం ఆవరణలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో పలువురు అన్న దాతలు భక్తులకు అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించారు.

# ఆ'పూర్వ' విద్యార్థుల సమ్మేళనం..!



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలో గల మూర్తి విద్యాలయంలో 1994-2000 సంవత్సరాల మధ్య విద్యాభ్యాసం చేసిన పూర్వ విద్యార్థులు అందరూ కలిసి జూలపల్లి పద్మశాలీ సేవా సంఘం భవనంలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో తమకు విధ్యాభ్యాసం చేసిన ఉపాధ్యాయులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించి వారితో కలిసి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ క్రమంలో తమ గురువులకు శాలువాలు కప్పి ఆత్మీయ సత్కారం చేశారు. గతంలో విద్యాభ్యాసం సమయంలో గల గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం ఎవరు ఏ స్థానంలో ఉన్నారో.. తెలియజేసుకున్నారు. భవిష్యత్లో ఇలాగే ఒకే విద్యా సంస్థలో కలిసి చదువుకున్న విద్యార్థులమంతా = ప్రతి ఏడాది తప్పని సరిగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో అప్పటి మూర్తి విద్యాలయం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుంట వెంకటేశం, బండి శ్రీనివాస్, పిల్లి రాజేశం, శేషం రమేష్ చంద్ర భార్గవ్, సముద్రాల వేణుగోపాల చార్యులు, కోల శ్రీనివాస్, చొప్పరి తిరుపతి, అబ్బిడి రాంరెడ్డి, తీగల మధునయ్య, చిర్రం పోచమల్లు, పెరటి అశోక్రెడ్డి, బాలూరి పూర్ణచందర్, రమేష్, కొలిపాక శంకర్, వేముల రాజకుమారి, కొలిపాక లక్ష్మి, బి. రాజలింగులతో పాటు అలనాటి విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించినమాజీ మంత్రి



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** వనపర్తి పట్టణంలోని శ్రీనివాస పద్మావతి గార్డెన్స్ లో జరిగిన బిఆర్ఎస్ కార్యకర్త సుమంత్ రెడ్డి ,అక్షయ వివాహ వేడుకలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొన్నని వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన వెంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మానాజీపేట సుదర్శన్ రెడ్డి, సూర్య చంద్ర వెంకటేశ్వర్ రెడ్డి,చిట్యాల రాము,శివ ,లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికై అనునిత్యం ప్రయత్నం చేశా



## తప్పులు జరిగి ఉంటే క్షమించండి

## 29వ వార్డు కౌన్సిలర్ భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** అభివృద్ధికై అనునిత్యం ప్రయత్నం చేశాను ఐదు సంవత్సరాల పదవీకాలంలో ఏవైనా తప్పులు చేసి ఉంటే పెద్ద మనసుతో క్షమించండి సన్మాన సభలో భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి అన్నారు.వనపర్తి పట్టణంలో 29 వ వార్డు లో స్థానిక కౌన్సిలర్ భారతీ ప్రేమ్ నాథ్ రెడ్డి పదవి కాలం ముగిసిన సందర్భంగా 29వ వార్డు కాలనీ వాసులు సన్మాన సభ ఏర్పాటు చేసి వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భారతీయ ప్రేమరెడ్డి మాట్లాడుతూ అనునిత్యం వార్డు అభివృద్ధి కోసం కృషి చేశానని ఈ ఐదు సంవత్సరాల పదవీకాలంలో ఏవైనా పొరపాట్లు చేసి ఉంటే నేను చేసిన అభివృద్ధిలో ఏవైనా తప్పులు జరిగి ఉంటే క్షమించాలని, తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని ఎప్పటికి మీ అందరి ఆశీస్సులు ఉండాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో రామచంద్రారెడ్డి,గట్టయ్య,ప్రకాష్, బాలప్ప,సత్యనారాయణగౌడ్, ఈశ్వర్ రెడ్డి,బాలకృష్ణ,యుగంధర్ రెడ్డి,శ్యాంసుందర్ రెడ్డి, చంద్రశేఖర్,రవికాంత్, పాండురంగయ్య శెట్టి, బాలకృష్ణ యాదవ్ వార్డు మహిళలు, తదితరులు ఉన్నారు.

# వనపర్తి కార్టూనిస్ట్ కు రాష్ట్ర స్థాయి క్యాష్ అవార్డు



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** జీ వి ఆర్ కల్చరల్ పౌండేషన్ హైదరాబాద్, హాస్యానందం మాస పత్రిక సంయుక్తంగా గత నెలలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర స్థాయి కార్టూన్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో.వనపర్తి పట్టణానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు కొండకింది శేషిరెడ్డి పాల్గొని విజేతగా నిలిచి క్యాష్ అవార్డును గెలుచుకున్నారు.ప్రభుత్వ పాఠశాలలలోని విద్యను కీర్తిస్తూ వేసిన కార్టూనులు ఈ పోటీలలో ఎన్నికైనట్లు ఆయన తెలిపారు.ఈ నెల 12వ తేదీ బుధవారం శ్రీత్యాగరాయ గాన సభ హైదరాబాద్ లో నిర్వహించే ప్రత్యేక కార్యాక్రమంలో నగదు పురస్కారం, జ్ఞాపిక అందుకోనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమానికి కె.వి. రమణాచారి ముఖ్యఅతిథిగా హాజరవుతారని చెప్పారు.వనపర్తికి చెందిన కళాకారుడికి ఈ బహుమతి రావడం గర్వించదగిన విషయం అని విజేత శేషిరెడ్డిని సాహితీ కళావేదిక అధ్యక్షులు పలుస శంకర్ గౌడు ఉపాధ్యాయులు భైరోజు చంద్రశేఖర్, సేక్యానాయక్ , విజయభాస్కర్ రెడ్డి, బౌద్ధారెడ్డి,డా.శ్యాంసుందర్ ఆయనను అభినందించారు.

# సౌండ్ పొల్యూషన్ తో సతమతమవుతున్న జనాలు

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** వనపర్తి పట్టణంలో ప్రతిరోజు వార్డులలో తెల్లవారితే చాలు జీవనాధారం కోసం చేసే వ్యాపారస్తులు మొదలుకొని, మున్సిపల్ కార్పొరేషన్ చెత్త ట్రాక్టర్లు,టబ్బులు,బకెట్లు, అల్లం వెల్లిపాయ వ్యాపారస్తులు ప్రతి దానికి స్పీకర్ పెట్టి ఉదయాన్నే అందరికీ,చదువుకునే పిల్లలకి ఇంట్లో ఉండే వాళ్లకు సౌండ్ పొల్యూషన్స్ చేసుకుంటూ అందరినీ ఇబ్బంది పెడుతున్నారు. లేవగానే ప్రజలను వార్డుల్లో ఇబ్బంది పెడుతున్నారు.కొద్దిగా స్ట్రిక్టుగా పోలీసులువారిపై దృష్టి పెట్టాలని ప్రజలకు ఇబ్బందులు లేకుండా వారికి పోలీసువారు వార్నింగ్ ఇచ్చి లౌడ్ స్పీకర్ల బదులుగా ఏదైనా ప్రత్యామ్నాయం,చూయించాలి లేదా పూర్తిగా వాటిని బంద్ చేయించాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

# ఎస్ డి ఎల్ సిఈ కేంద్రాన్ని కొనసాగించాలి

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని:** పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్న ఎస్డిఎల్సీఈ దూర విద్యా అధ్యయన కేంద్రాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలని మద్దెల దినేష్ కాకతీయ యూనివర్సిటి వైస్ ఛాన్సలర్ రిజిస్ట్రార్ లను కోరడం జరిగిందని తెలిపారు. గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎస్డిఎల్సిఈ అధ్యయన కేంద్రం గత 26 సంవత్సరాల కు పైగా విజయవంతంగా కొనసాగుతున్నదని ఆయన అన్నారు. యూజీసీ నిర్ణయంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని 21 సెంటర్ల లో పని చేస్తున్న దాదాపు 50 మంది కౌన్సిలర్లు సిబ్బంది ఉపాధి కోల్పోయి వారి కుటుంబాలు రోడ్డున పడే అవకాశాలు ఉన్నాయని ఆయనపేర్కొన్నారు.యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) దేశవ్యాప్తంగా తీసుకొచ్చిన నిబంధనలలో భాగంగా యూనివర్సిటీ పరిధిలో ఉన్న కళాశాలల్లో రెగ్యులర్ డిస్టెన్స్ కోర్సులు నిర్వహించాలని ఈ మధ్యకాలంలో ఒక జీఓ తీసుకువచ్చారని, ఈ జీఓతో ఉన్నత విద్య అభ్యసించాలనే కళ పేద విద్యార్థులకు అందని ద్రాక్షలాగ మారిందన్నారు.

గతంలో కాకతీయ యూనివర్సిటీ ఉమ్మడి జిల్లాలో కరీంనగర్, వరంగల్, ఖమ్మం, అదిలాబాద్ పరిధిలో ఉండేవని, కరీంనగర్ జిల్లాకు శాతవాహన యూనివర్సిటీ వచ్చినప్పటికీ డిస్టెన్స్ కోర్సులు మాత్రం కేయూ పరిధిలోనివి నడుస్తున్నాయని,

శాతవాహన యూనివర్సిటీలో డిస్టెన్స్ కోర్సులు ఇంకా ప్రారంభం కాలేదని ఆయన పేర్కొన్నారు. యూజీసీ నిర్ణయంతో కరీంనగర్ జిల్లాలోని పలు అధ్యయన కేంద్రాలలో డిగ్రీ, పీజీ, కోర్సుల్లో ప్రథమ సంవత్సరం అడ్మిషన్లు తీసుకోలేని పరిస్థితి ఏర్పడుతుందని ఆయన అన్నారు.మాంచెస్టర్ ఆఫ్ ఇండియాగా పేరుపొందిన రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో నాలుగు లక్షలకు పైగా జనాభా ఉందని, వివిధ కారణాలతో చదువు ఆపే సిన విద్యార్థులకు, నిరుద్యో గులకు, పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు కేయూ దూర విద్య అధ్యయన కేంద్రం ఎంతగానోఉపయోగప డుతు న్నదని అన్నారు.సుమారు గత ఇరవై ఆరుసంవత్సరాల కాలం నుండి గోదావరిఖని డిగ్రీ కళాశాలలో కేయూ దూర విద్యాఅధ్యయన కేంద్రం నడు స్తున్నదని, ఎంతో మంది విద్యా ర్థులు ఈ అధ్యయన కేంద్రంలో డిగ్రీలు పూర్తి చేసి జీవితంలో ఉన్నత స్థాయిలో, ఒక ఉన్నత స్థితిలోస్థిరపడ్డారని ఆయన అన్నారు.ముఖ్యంగా గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం సిం గరేణి బొగ్గు బావులు, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్సీఎల్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీకి సంబంధించిన అనేక మంది ఉద్యోగులు ఈ అధ్యయన కేంద్రంలోనే చదివి ప్రమోషన్లు పొందారనిఆయనపేర్కొన్నారు ప్రస్తుతం స్థానిక పాలకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్ర తినిధులు కూడా ఇక్కడి స్టడీ సెంటర్లో విద్యనభ్యసించారని ఆయన అన్నారు.కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఉన్న స్టడీ సెంటర్ల లో విద్యను అభ్యసించాలంటే చాలా దూరం వెళ్ళవలసిన పరిస్థితులుఏర్పడుతున్నాయని ఆయన అన్నారు. దాదాపు 40 నుండి 70 కిలోమీటర్ల దూరంలో కేయూ పరిధిలో నడుస్తున్న మూడు జిల్లాల్లో దూరవిద్య అధ్యయన కేంద్రాలు ఉన్నాయని, విద్యార్థులను, నిరుద్యోగులను దృష్టిలో పెట్టుకొని గోదావరిఖని లోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లోనే పాత పద్ధతి లాగా ఎస్డిఎల్సిఈ స్టడీ సెంటర్ ను యదావిధిగా కొనసాగించాలని స్థానిక సంస్థల విద్యార్థుల, నిరుద్యోగుల ద్వార వైస్ ఛాన్సలర్ రిజిస్ట్రార్ లను కోరడం జరిగిందని ఒక ప్రకటన లో తెలిపారు.




# నన్నూరి నర్సిరెడ్డిని కలిసిన టిడిపి నేతలు

**ఇల్లందు**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, టీటీడీ బోర్డు సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి ఆదివారం భద్రాచలం వెళ్తుండగా మార్గమధ్యలో మహబూబాబాద్ పార్లమెంట్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యుడిగా ఎంపికైనందున శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ కొండపల్లి రామచంద్రరావు, ఆడహాక్ కమిటీ సభ్యులు ముద్రగడ వంశీ లు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కష్టపడి పని చేసేవారికి తెలుగుదేశం పార్టీ సమోచిత స్థానం ఇస్తుందని నర్సిరెడ్డిని చూస్తే తెలుస్తుందన్నారు. నన్నూరీ నర్సి రెడ్డి టిటిడి బోర్డు సభ్యునిగా ఎంపిక కావడం సంతోషకరమని పేర్కొన్నారు. అనంతరం నర్సిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ బలంగా ఉందని, ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తెలుగుదేశం పార్టీ ఎంతో ముందంజలో ఉందని తెలిపారు. సభ్యత్వంలో కూడా పార్టీని రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపారని, ఇక్కడ తెలుగు తమ్ముళ్లు రాష్ట్రానికే ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందావత్ రమేష్ బాబు, సీనియర్ నాయకులు ప్రేయంచంద్ వ్యాస్, కొడాలి శ్రీనివాస్, నల్లమల వేణు, మంచినేని రత్నాకర్, బుల్లెటు శ్రీను, దొడ్డి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాలలు త్వరలో కృతజ్ఞత బహుమతి ఇస్తారు

**అశ్వాపురం**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాలలు త్వరలో కృతజ్ఞత బహుమతి ఇస్తారని మాల జన సమితి అధ్యక్షులు చెట్టి సురేష్ అన్నారు. ఆదివారం మండలంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ %హజ% వర్గీకరణ ఏకపక్షంగా జరిగిందన్నిరు. పార్లమెంటు ద్వారా జరిగే వర్గీకరణ అసెంబ్లీ ద్వారా చేయటం ఒక కుట్ర . 2011 జనాభా లెక్కల ప్రకారం చేయటం వల్ల ఏం శాస్త్రీయత ఉంటుందని మాలలు రోడ్డుమీదికి రాండి అడుగడుగున నిలదీయండని పిలుపునిచ్చారు. ఎక్కువ కాలం ఈ వర్గీకరణ ప్రక్రియ నిలవదు. సుప్రీంకోర్టుకు తీర్పుకు విరుద్ధంగా వర్గీకరణ ఉందన్నారు. మాలలు జరుగుతున్న అన్యాయాలపై త్వరలో గడపగడపకు వెళ్లి ఇటీవల అసెంబ్లీలో ఆమోదించిన %హజ% వర్గీకరణ అంశం పూర్తిగా శాస్త్రీయతమైనది అని సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా వర్గీకరణ చేపట్టడాన్ని మాల జన సమితి అధ్యక్షులు చెట్టి సురేష్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడిన మాలలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేశారని వాపోయారు పూర్తిగా మద్దతిచ్చిన బిజెపి ప్రభుత్వం తమ రాష్ట్రంలో ఎందుకు వర్గీకరణ అమలు చేయడం లేదని ప్రశ్నించారు. దీనిపై న్యాయ పోరాటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల నాయకులు. చెట్టి మల్లేష్. జూపల్లి ధ్రువ కుమార్. మేకల సామ్యేలు. దొడ్డ వెంకటేశ్. బర్ల వెంకటేశ్వర్లు. తదితరులు పాల్గొన్నారు.



# దరఖాస్తుల పేరిట ఇంకెన్ని సార్లు ప్రజలకు మోసం

**జహీరాబాద్**

సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం తాజా మాజీ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్. పాత్రికేయులతో మాట్లాడుతు దరఖాస్తుల పేరిట ఇంకెన్ని సార్లు ప్రజలను మోసం చేస్తారు అని మండి పడ్డారు. ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్నరు. కుల గణనలో వివరాలు తీసుకున్నరు. ఇప్పుడు మల్లా మీసేవలో దరఖాస్తులు అంటున్నరు. గ్రామ సభల పేరిట డ్రామా చేశారు. పథకాల పేరిట ఇన్నాళ్లు మీరు చేసిన హడావుడి స్థానిక సంస్థల ఎన్నికల కోసం చేసిన గారడీ నేనా? ప్రజా పాలన, గ్రామ సభల దరఖాస్తులకు విలువ లేదా? బిఆర్ఎస్ పాలనలో దరఖాస్తు లేకుండా, దస్త్రం లేకుండా తెలంగాణలో పథకాల అమలు జరిగింది. కాంగ్రెస్ పాలనలో దరఖాస్తులు అంటూమోసం చేస్తున్నారు. జనాల్లో గందరగోళం సృష్టిస్తున్నారు. పేదలకు రేషన్ కార్డులు, ఇతర సంక్షేమ పథకాలు అందించాలనే ఆలోచన కంటే, కోతలు పెట్టి ఎలా అందకుండా చేయలన్న దానిపైనే మీ ప్రభుత్వ దృష్టి ఉంది.

దరఖాస్తుల పేరిట దగా చేయడం తప్ప, 14 నెలల పాలనలో మీరు చేసిందే ముంది. దరఖాస్తుల పేరిట కాలం వెళ్ల దీయడం మానేసి, పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయండి అని కోరుతూ... ప్రజా పాలనలో దరకాస్తు చేసుకున్న లబ్దిదారు లకు రేషన్ కార్డు లే కాకుండా ఇందిరమ్మా ఇళ్ళు కౌలు రైతులకు 12000 రూపాయ లు కుడా అందించా లని ఈసందర్బంగా వారు కోరారు.



# ఆ క్రెడిట్ ఆయనకు దక్కాల్సిందే.. కానీ..



కాలికి చిన్న గాయమై రష్మిక కాస్త రెస్ట్‌లో ఉన్నారు. దాంతో శనివారం జరిగిన 'పుష్ప 2 ది రూల్' థ్యాంక్స్ మీట్‌కు హాజరుకాలేకపోయింది. దీంతో చిత్రబృందాన్ని ఉద్దేశించి నేషనల్ క్రష్ రష్మిక ధన్యవాదాలు చెప్పారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేసింది. "శనివారం జరిగిన పుష్ప 2 థాంక్యూ మీట్‌లో నేను పాల్గొనలేకపోయా. కాకపోతే నేడు కొన్ని విషయాలు చెప్పాలనుకుంటున్నా. సుకుమార్ సర్, అల్లు అర్జున్, మైత్రి మూవీ మేకర్స్ సంస్థకు థాంక్యూ. మీరెంతో శ్రమించి మాకు ఇలాంటి మాస్టర్‌పీస్‌ను అందించినందుకు ఒక ప్రేక్షకురాలిగా ధన్యవాదాలు. అలాగే, శ్రీవల్లి గా చెప్పాలంటే మీకు ఎప్పటికీ నా హృదయంలో ప్రత్యేక స్థానం ఉంటుంది. ఈ సినిమాని తెరకెక్కించడంలో అన్ని విబాగాలు అద్భుతంగా వర్క్ చేశాయి. ఈ ప్రయాణంలో నన్ను భాగం చేసినందుకు, నాకు ఎప్పటికీ గుర్తుండిపోయే ప్రత్యేకమైన రోల్ ఇచ్చినందుకు థాంక్యూ" అని ఆమె పేర్కొన్నారు. అల్లు అర్జున్, సుకుమార్ కాంబోలో తెరకెక్కిన 'పుష్ప: ది రైజ్'కు కొనసాగింపుగా 'పుష్ప: 2 ది రూల్' వచ్చింది. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించింది. రష్మిక కథానాయిక. ఈ సినిమా గత డిసెంబరులో విడుదలై భారీ హిట్ అయింది. ఈ నేపథ్యంలోనే చిత్ర బృందం శనివారం రాత్రి హైదరాబాద్‌లో థ్యాంక్స్ మీట్‌ను ఏర్పాటు చేసింది. "ఈ సినిమా పోస్టర్‌పై నా బొమ్మ చూసుకున్న ప్రతిసారీ ఎంత అదృష్టమో అనిపిస్తుంది. మైత్రీ మూవీ మేకర్స్ వల్లే ఈ చిత్రం సాధ్యమైంది. దర్శకుడు సుకుమార్ ఓ విజయంలోని క్రెడిట్‌ను తాను తీసుకోకుండా అందరికీ పంచేస్తుంటాడు. కానీ, నిజంగా ఈ విజయంలోని పూర్తి క్రెడిట్ తనకే సొంతం" అని అన్నారామె.



# ఓటీటీలో కిచ్చా సుదీప్ లేటెస్ట్ యాక్షన్ థ్రిల్లర్

రక్త చరిత్ర-1,2 సినిమాలతో మొదటిసారి తెలుగు ఆడియెన్స్ ను పలకరించాడు కిచ్చా సుదీప్. ఆ తర్వాత రాజమౌళి ఈగ సినిమాతో టాలీవుడ్ లోనూ ఫేమస్ అయిపోయాడు. ప్రభాస్ బాహుబలి, చిరంజీవి సైరా నరసింహారెడ్డి సినిమాల్లోనూ కీలక పాత్రలు పోషించి తెలుగు ఆడియెన్స్ కు చేరువైపోయాడీ స్టార్ హీరో. అందుకే తన కన్నడ సినిమాలను కూడా డబ్బింగ్ చేసి తెలుగులో రిలీజ్ చేస్తున్నాడు సుదీప్. అలా రిలీజ్ చేసిన విక్రాంత్ రోణ తెలుగులోనూ సూపర్ హిట్ గా నిలిచింది. ఇదే క్రమంలో కిచ్చా సుదీప్ నటించిన లేటెస్ట్ యాక్షన్ థ్రిల్లర్ మ్యాక్స్. విజయ్ కార్తికేయ తెరకెక్కించిన ఈ సినిమాలో వరలక్ష్మీ శరత్‌కుమార్, సునీల్, శరత్ లోహితస్య, ఉగ్రం మంజు తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. గత ఏడాది డిసెంబరు 27న కన్నడతో పాటు తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చిన మ్యాక్స్ మూవీ సూపర్ హిట్ గా నిలిచింది. సుదీప్ చేసిన యాక్షన్ సీక్వెన్స్, థ్రిల్లింగ్ అంశాలు పుష్కలంగా ఉండడంతో మ్యాక్స్ ఆడియెన్స్ ను బాగా మెప్పించింది. తక్కువ బడ్జెట్ తో తెరకెక్కిన మూవీ బాక్సాఫీస్ వద్ద రూ.60 కోట్లు వసూలు చేసింది. థియేటర్లలో ఆడియెన్స్ ను మెప్పించిన ఈ యాక్షన్ థ్రిల్లర్ మూవీ ఇప్పుడు ఓటీటీలోకి వస్తోంది. మ్యాక్స్ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ జీ5 సొంతం చేసుకుంది. తాజాగా సుదీప్ సినిమా ఓటీటీ రిలీజ్ పై అధికారిక ప్రకటన వచ్చేసింది. ఫిబ్రవరి 22వ తేదీ నుంచి మ్యాక్స సినిమా స్ట్రీమింగ్ రానుంది. దీనిపై ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నకు జీ5 బదులిస్తూ స్ట్రీమింగ్ తేదీని ప్రకటించింది. కన్నడతో పాటు తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో మ్యాక్స్ మూవీ స్ట్రీమింగ్ కానుందని తెలుస్తోంది.



# ఎన్టీఆర్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన బాలీవుడ్ బ్యూటీ

బాలీవుడ్ బ్యూటీ శ్రద్ధా కపూర్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. స్త్రీ 2 సినిమాతో ఇండియన్ బాక్సాఫీస్ వద్ద సుమారు రూ. 500 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టి రికార్డ్ క్రియేట్ చేసిన ఈ బ్యూటీ ఇప్పుడు ఐటమ్ సాంగ్‌కు గ్రీన్ ఇచ్చేసిందట. చిత్రపరిశ్రమలో భారీ క్రేజ్ ఉన్న ఆమెకు ఐటమ్ సాంగ్స్‌లో నటించమని ఇప్పటికే భారీ ఆఫర్స్ వచ్చాయి. కానీ, ఆమె సున్నితంగానే వాటికి నో చెప్పింది. అయితే.. ఎన్టీఆర్, హృతిక్ రోషన్ బాలీవుడ్ మూవీ వార్2లో ఆమె స్టెప్పులు వేయనుందని తెలుస్తోంది. 'సాహో'తో తెలుగు వారికి పరిచయమైన శ్రద్ధా కపూర్‌కు టాలీవుడ్‌లో కూడా భారీగానే అభిమానులు ఉన్నారు. ఈ క్రమంలో ఆమె మంచి డ్యాన్సర్ కూడా.. అయితే, 'పుష్ప2'లో ప్రత్యేక పాట కోసం చిత్ర యూనిట్ ఆమెను సంప్రదించినట్లు టాలీవుడ్‌లో ప్రచారం జరిగింది. రెమ్యునరేషన్ విషయంలో డీల్ సెట్ కాకపోవడంతో ఆమె నో చెప్పారని కూడ వార్తలు వచ్చాయి. ఫైనల్‌గా ఆ ఛాన్స్ శ్రీలీల దక్కించుకుంది. ఇప్పుడు వార్2 సినిమాలో శ్రద్ధా కపూర్ ఒక ఐటమ్ సాంగ్‌లో కనిపించనుందని గట్టిగానే వినిపిస్తుంది. ఇందులో కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తుంది. స్పై యాక్షన్ థ్రిల్లర్‌ను అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ కూడా చాలా స్పీడ్‌గా జరుగుతోంది.

అల్లు అర్జున్ పుష్ప2 చిత్రానికి నో చెప్పిన శ్రద్ధా కపూర్.. ఎన్టీఆర్, హృతిక్‌తో కలిసి స్టెప్పులు వేయబోతున్నట్లు తెలుస్తోంది. ఇదే నిజమైతే సినీప్రియుల్ని ఉర్రూతలూగించేలా ఆ సాంగ్ ఉంటుందని ఫ్యాన్స్ సంబరపడుతున్నారు. త్వరలో ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించే ఛాన్స్ ఉందని శ్రద్ధ సన్నిహిత వర్గాలు తెలిపాయి.




## రెండు రోజులకు 'తండేల్' కలెక్షన్స్..

# బాక్సాఫీస్ వద్ద తగ్గేదే లే

బాక్సాఫీస్ వద్ద తండేల్ రెండో రోజు కూడా భారీ కలెక్షన్స్ సాధించింది. నాగచైతన్య కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా ఈ చిత్రం ఉండనుందని బాక్సాఫీస్ లెక్కలు చెబుతున్నాయి. చందు మొండేటి డైరెక్షన్‌కు దేవీశ్రీ ప్రసాద్ మ్యూజిక్ తోడైతే ఎలా ఉంటుందో తండేల్ విజయం చూపుతుంది. నాగచైతన్య, సాయి పల్లవి జోడిపై ప్రేక్షకుల నుంచి ప్రశంసలు వస్తున్నాయి. ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం మొదటి రోజు రూ. 21.27 కోట్లు రాబట్టి నాగచైతన్య కెరీర్‌లో బిగ్గెస్ట్ ఓపెనింగ్ చిత్రంగా రికార్డ్ క్రియేట్ చేసింది. శనివారం వీకెండ్ కావడంతో బాక్సాఫీస్ వద్ద తండేల్ దెబ్బ బలంగానే పడింది. రెండురోజులకు గాను రూ. 41.20 కోట్లు రాబట్టింది. ఇంకా ఆదివారం సెలవు రోజు ఉంది కాబట్టి సులువుగా రూ. 50 కోట్ల మార్క్‌ను దాటుతుందని ఇండస్ట్రీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. భారీ బడ్జెట్‌తో బన్నీ వాసు, అల్లు అరవింద్ ఈ మూవీని నిర్మించారు. సినిమా విడుదలకు ముందే తండేల్ పాటలు, డైలాగులతో భారీ అంచనాలను క్రియేట్ చేసింది. సినిమా బాగుందని పాజిటివ్ టాక్ రావడంతో టికెట్ల బుకింగ్‌లో వేగం పెరిగింది.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com